
3rd ANNIVERSARY CELEBRATIONS

# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

భద్రకాళి చెరువుకు గండెందుకో తెలుసా..?


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 09 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 282/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## ఏలూరు పోలీసులను అభినందించిన సీఎం చంద్రబాబు

- మొత్తం 251 దొంగలించిన బైక్‌లు స్వాధీనం..
- 25 మంది అనుమానితులను అరెస్టు చేయటం సంతోషకరం
- సత్వర చర్యలతో ప్రజలకు సేవ చేసిన ఏలూరు పోలీసులను చంద్రబాబు అభినందించారు
- బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని తిరిగి అప్పగిస్తున్నప్పుడు ఆమె భావోద్వేగాలు కదిలించాయి

మొత్తం 251 దొంగలించిన బైక్‌లను ఏలూరు పోలీసులు స్వాధీనం చేసుకుని, 25 మంది అనుమానితులను అరెస్టు చేయటం సంతోషకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియడారు.

**ఏలూరు:** దొంగలించిన 251 ద్విచక్ర వాహనాలను ఏలూరు పోలీసులు స్వాధీనం చేసుకుని, 25 మంది అనుమానితులను అరెస్టు చేయటం సంతోషకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియడారు. ఈ కేసులను ఛేదించి బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగించడానికి సరికొత్త సాంకేతికతను ఉపయోగించడం హర్షనీయమన్నారు. సత్వర చర్యలతో ప్రజలకు సేవ చేసిన ఏలూరు పోలీసులను చంద్రబాబు అభినందించారు. నీలి అలివేణి అనే మహిళ తన తలసేమియా బాధిత కుమార్తెను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ..2లో..



## పర్యాటక రంగంలో మరో అద్భుతం..

### విజయవాడ-శ్రీశైలం మధ్య సీ ప్లేన్?

నీటిపై ఎగిరే విమానాలు ఏపీలో చక్కర్లు కొట్టబోతున్నాయి. నీళ్లలో వాలి.. ప్రయాణికులను ఎక్కించుకుని, రెక్కలు విప్పి రివ్వుమని విహరించనున్నాయి. ఏపీ ప్రజలతోపాటు.. టూరిస్టులకు కొత్త అనుభూతిని ఇచ్చే ఈ సీ ప్లేన్స్‌ను సీఎం చంద్రబాబు రేపు ప్రారంభించబోతున్నారు. ఇందులో భాగంగా.. నంద్యాల జిల్లా శ్రీశైలంలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు.. నూతన సీప్లేన్స్ లాంచ్ చేయనున్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం పాతాళగంగ వరకు సీ ప్లేన్స్‌లో పర్యటిస్తారు.

పర్యాటకానికి సాంకేతిక సొబగులు అద్దుతోంది ఏపీ సర్కార్. పర్యాటకులకు మరుపురాని అనుభూతి పంచేందుకు సమాయత్తమవుతోంది. పర్యాటక రంగంలో మరో విప్లవం.. ఎస్.. మొన్న డ్రోన్‌షోతో ఆకట్టుకున్న ఏపీ ప్రభుత్వం మరో ప్రయోగానికి రెడీ అయ్యింది. ఈనెల 9న విజయవాడ పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్' ప్రయోగానికి శ్రీకారం చుట్టబోతోంది. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారు. శ్రీశైలం జలాశయం SLBC టన్నెల్ పరిసర జలాల్లో సీ ప్లేన్ ల్యాండ్ కానుంది. సీ ప్లేన్ ..2వ పేజీలో

## కాంగ్రెస్ నేతలు షో కోసమే... అలా చేస్తుంటారు

కాంగ్రెస్ పార్టీ నేతలు షో చేసేందుకే రాజ్యాంగం పుస్తకాలను జేబుల్లో పెట్టుకుంటారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు.



- కాంగ్రెస్ పార్టీ నేతలు షో చేసేందుకే రాజ్యాంగం పుస్తకాలను జేబుల్లో పెట్టుకుంటారు
- ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా
- ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శలు
- ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉంది
- కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు
- ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు
- కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ..
- తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చింది : ప్రధాని నరేంద్ర మోదీ

**నాసిక్:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని.. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమన్నారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.



## యాదాద్రి ఇకపై... యాదగిరిగుట్ట

ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలి

ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

- తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి
- టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలి
- యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలి
- గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచన
- విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలి
- బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలి..అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలి
- ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలి
- ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు
- మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలి..ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..2వ పేజీలో

**యాదగిరిగుట్ట :** ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహా రంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యాదాద్రి



జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృ ద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని

## అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే.. పదవుల్లో ఎందుకు?

- అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందే..
- జగన్ అయినా, వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందే..
- అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకు..
- అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటాం
- ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా తప్పు పట్టారు..
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**అమరావతి:** అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ అయినా, వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైకాపా అధినేత జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లి ఏం మాట్లాడగలం అని జగన్ మాట్లాడిన విషయం తెలిసిందే. అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని



మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా పరిగణించారు.

# పర్యాటక రంగంలో మరో అద్భుతం..

(మొదటిపేజి తరువాయి) నుంచి సీఎం వచ్చిన తర్వాత రోప్ వే ద్వారా పైకి వచ్చి ఆలయానికి చేరుకుంటారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్న తర్వాత సీఎం సీప్లేన్లో విజయవాడ వెళ్తారు. విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య సీ ప్లేన్ నడిపేందుకు అనుకూలతలపై ఈ ప్రయోగం నిర్వహిస్తున్నారు. ఇది సక్సెస్ అయితే రాబోయే రోజుల్లో రెగ్యులర్ సర్వీసు ప్రారంభిస్తారు. విశాఖ తీరం, నాగార్జునసాగర్, గోదావరి ప్రాంతాల్లోనూ సీ ప్లేన్ల ఏర్పాటుకు రెండోదశలో ప్రయోగాలు చేసే అవకాశాలున్నాయి. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పర్యాటకంగా, సాంకేతికంగా అభివృద్ధి



చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తోంది. ఇటీవల జాతీయస్థాయి డ్రోన్ సమిట్ నిర్వహించగా ఇప్పుడు సీ ప్లేన్ ప్రయోగం చేస్తున్నారు. విజయవాడలోని దుర్గామల్లేశ్వర ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయం సందర్శనకు వెళ్లే భక్తులకు సౌలభ్యంగా ఉండేలా దీన్ని రూపొందిస్తున్నారు. సీ ప్లేన్స్ లాంచ్‌తో పర్యాటకంగా విజయవాడ మరింత అభివృద్ధి చెందుతుందని చెబుతున్నారు స్థానికులు. పౌర విమానయాన మంత్రిత్వశాఖ, రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ సంయుక్తంగా సీ ప్లేన్ ప్రయోగం చేస్తున్నాయి. ప్రయోగం విజయవంతమయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు.

## యాదాద్రి ఇకపై యాదగిరిగుట్ట

(మొదటిపేజి తరువాయి) సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు.

### ఏలూరు పోలీసులను అభినందించిన

## సీఎం చంద్రబాబు


(మొదటిపేజి తరువాయి) ఉపయోగించిన స్కూటర్ గతంలో చోరీకి గురైంది. బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని తిరిగి అప్పగిస్తున్నప్పుడు ఆమె భావోద్వేగాలు కదిలించాయని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఏపీ పోలీసు శాఖ 'ఎక్స్'లో పోస్టు చేసిన వీడియోను చంద్రబాబు రీట్వీట్ చేశారు. రోజువారీ రవాణా, జీవనోపాధికి వాడే వాహనాలు చోరీకి గురైతే ఆయా కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతాయన్నారు.

## యాదాద్రీశుడి సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన..

**ఇకపై అన్ని రికార్డుల్లో మార్చాల్సిందే!**

**హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తో పాటు స్థానిక నేతలు సాదర స్వాగతం పలికారు.**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి గడిపారు. తన బర్త్డే సందర్భంగా స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ



పునరుజ్జీవంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతంలో ఇవాళ పాదయాత్ర నిర్వ హించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు చేరు కున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తో పాటు స్థానిక నేతలు సాదర స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట హెలిప్యాడ్ నుంచి ప్రెసిడెన్షియల్ సూట్‌రూమ్‌కి వెళ్లిన సీఎం, విష్ణు పుష్కరిణి వద్ద నీళ్లను తలపై చల్లుకుని స్నాన సంకల్పం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ కు ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో అఖండ దీపారాధనను ముందుగా దర్శించుకున్నారు. దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయంలో సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం పలికారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, తుమ్మల, పొన్నం, కొండా సురేఖ ఉన్నారు. తర్వాత ప్రెసిడెన్షియల్ సూట్ లో యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై వైటీడీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆ తర్వాత వలిగొండ మండలంలో మూసీ ప్రవహించే సంగెం బ్రిడ్జి వద్దకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షించారు. సీఎం పర్యటన కోసం 2వేల మందితో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.

## ముంచుకొస్తున్న మరో గండం.!

**అయ్యబాబోయ్.. ఏపీలో ఈ ప్రాంతాలకు భారీ వర్ష సూచన**

ఏపీలో వర్షాలు ఇక ఆగాయా.? వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. అల్పపీడన ద్రోణి ప్రభావంతో వచ్చే 3 రోజులు రాష్ట్రంలో వాతావరణం సూచనలు ఇలా ఉండనున్నాయి.



నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల అవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.6 కిమీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. దీని ప్రభావంతో రానున్న 48 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది దాదాపు పశ్చిమ దిశగా తమిళనాడు/శ్రీలంక తీరాల వైపు వచ్చే 2 రోజుల్లో నెమ్మదిగా కదలుతుంది. గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు ఉన్న ద్రోణి.. నైరుతి బంగాళాఖాతం మీదుగా పై ఉపరితల అవర్తనం నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కిమీ ఎత్తులో మధ్య ట్రోపోస్పిరిక్ స్థాయిల వరకు విస్తరించి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే 3 రోజులు వాతావరణ సూచనలు ఇలా ఉన్నాయి.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:- ఈరోజు, రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమ :- ఈరోజు, రేపు:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది

## నిరసనల్లో ఈ నిరసన వేరయా.!

**నడిసంద్రంలో ప్లకార్డుల ప్రదర్శన.. ఎందుకో తెలుసా?**

**విశాఖలో ఆసియా గ్యాస్ విస్తరణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పడవలతో ప్రదర్శన చేశారు. పర్యావరణ పరిరక్షణ సంస్థలైన సమతతో పాటు పలు సంస్థల ఆధ్వర్యంలో పడవల ర్యాలీ నిర్వహించారు. ఎందుకో తెలుసా?**

ఆసియా గ్యాస్ విస్తరణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విశాఖలో పడవలతో ప్రదర్శన చేశారు. నడి సముద్రంలో పడవలతో వెళ్లి గ్యాస్ ప్రాజెక్టులు వద్దు అని సముద్రంలో ప్లాస్టిక్ నివారించాలంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఆసియా గ్యాస్ విస్తరణ




వ్యతిరేక దినోత్సవాన్ని సందర్భంగా విశాఖ జిల్లా మత్స్యకారులు సముద్రంలో పడవలపై ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ సంస్థలైన సమతతో పాటు పలు సంస్థల ఆధ్వర్యంలో పడవల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మత్స్యకారులు, దళిత, గిరిజన సంఘాల నాయకులు పడవలపై ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని సముద్రంలో పడవల ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల సముద్రంలో ప్లాస్టిక్ గణనీయంగా పెరుగుతోందని ప్రదర్శనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. పర్యాటక ప్రదేశాల్లో ప్లాస్టిక్ నియంత్రణ కొరవడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్‌తో సముద్రం కలుషితమవ్వడమే కాకుండా సముద్ర జీవరాసులకు జీవనానికి తీవ్ర విఘాతం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటితో పాటు సముద్రాల్లో వెలికితీస్తున్న గ్యాస్ విస్తరణ ప్రాజెక్టులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భూతాపం ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు ప్రపంచ దేశాలు కలిసి రావాలని.. ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు, చమురు, గ్యాస్ ఉత్పత్తిని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ... పాదయాత్ర ప్రారంభం.. ఎక్కడివరకంటే?

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర భీమలింగం నుంచి నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు కొనసాగుతుంది. అంతకు ముందు తన పుట్టిన రోజు సందర్భంగా ఆయన యాదగిరిగుట్ట లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు**

తెలంగాణ సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవ పాదయాత్ర ప్రారంభమైంది. భీమలింగం నుంచి నాగిరెడ్డిపల్లి రోడ్డు వరకు పాదయాత్ర చేయనున్నారు. మొత్తం 2.5 కి.మీ మేర సీఎం రేవంత్ పాదయాత్ర కొనసాగనుంది. పాదయాత్రకు ముందు భీమలింగం కాలువలోని శివలింగానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ మూసీ ప్రవాహన్ని పరిశీలించారు. నల్గొండ జిల్లాలో మూసీ పునరుజ్జీవ యాత్రను సీఎం రేవంత్ చేపట్టారు. నల్గొండ జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి మూసీ పాదయాత్ర ప్రారంభమైంది. మూసీ వెంట భీమలింగం కత్వ వరకు రెండున్నర కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తారు. ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి సంగెం-నాగిరెడ్డిపల్లి రోడ్ వరకు పాదయాత్ర సాగనుంది. చివర్లో మూసీ పునరుజ్జీవ సంకల్ప రథంపై సీఎం



ప్రసంగిస్తారు. తన పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు సీఎం.. ముఖ్యమంత్రి వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ ఉన్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎంకి, మంత్రులు, అధికారులు, స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత అక్కడినుంచి ఆలయానికి వెళ్లి స్వామివారిని సీఎం దర్శించుకున్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రోడ్డుమార్గంలో సంగెం బయల్దేరారు.

## భద్రకాళి చెరువుకు గండెందుకో తెలుసా..?


**చారిత్రాత్మక భద్రకాళి చెరువుకు గండి.. వందల ఎకరాల విస్తీర్ణం గల చెరువు నీరంతా ఏం చేస్తారు..?**

**చారిత్రాత్మక భారీ సరస్సు పక్షాళన సాధ్యమేనా..?**

**ఓరుగల్లులో అతిపెద్ద ఆ జలాశయాన్ని ఎందుకు పూర్తి శుద్ధికి శ్రీకారం చుట్టారు.**

**చారిత్రాత్మక భద్రకాళి చెరువుకు గండి.. వందల ఎకరాల విస్తీర్ణం గల చెరువు నీరంతా ఏం చేస్తారు..?**

వరంగల్ లోని భద్రకాళి చెరువుకు ఎట్టకేలకు నీటి పారుదల శాఖ అధికారుల గండికొట్టారు.. ఆ నీరంతా దిగువకు వృథాగా విదిలేస్తున్నారు. అ చారిత్రాత్మక భారీ సరస్సు పక్షాళన సాధ్యమేనా..? ఓరుగల్లులో అతిపెద్ద ఆ జలాశయాన్ని ఎందుకు పూర్తి



శుద్ధికి శ్రీకారం చుట్టారు..? ఆ నీరంతా ఎక్కడికి మళ్లిస్తారు..? అసలు చెరువుకు గండి కొట్టాలన్న సర్కార్ ఆలోచన ఏంటో తెసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే!

ఒకప్పుడు ఓరుగల్లు ప్రజల దాహార్తిని తీర్చిన భద్రకాళి చెరువు ఇప్పుడు నీటి స్టోరేజీ జలాశయంగా మారింది.. చుట్టూ కొండలు, ఒకవైపు భద్రకాళి అమ్మవారి దేవాలయం మరోవైపు ట్యాంక్ బండ్ సుందర దృశ్యాలు ఈ ప్రాంతంలో కనువిందు చేస్తాయి. 560 ఎకరాల విస్తర్ణంలో సువిశాలంగా ఉండే ఈ జలాశయం ప్రస్తుతం 382 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే మిగిలి ఉంది. సుమారు రెండు వందల ఎకరాల మేర ఆక్రమణలకు గురైంది.. మిగిలిన చెరువును పూర్తి స్థాయిలో పరిరక్షించి, ఇందులో పూడిక తీత , గుర్రపుడెక్క తొలగించి, నీటి సామర్థ్యాన్ని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా మురికి నీరు కలువకుండా డైవర్ట్ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.. అందులో భాగంగానే భద్రకాళి చెరువు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం భద్రకాళి చెరువు పూర్తి సామర్థ్యం 150 మెట్రిక్ క్యూబిక్ ఫీట్స్ సహజంగా 132 మెట్రిక్ క్యూబిక్ ఫీట్స్ లకు నీరు చేరితే మత్తడి దుంకుతుంది. ఎగువన జూ పార్క్ నుండి వచ్చే మురికినీటి కాలువ, సిఎస్ఆర్ గార్డెన్ నుండి వచ్చే మరో మురికి నీటి కాలువ, బొందివాగు నాలా, శాయంపేట సర్కిల్ ప్రాంతంలోని నీరంతా ఈ చెరువులోనే కలుస్తుంది.. ఈ రోజు నుండి పదిహేను రోజుల పాటు చెరువులోని నీరంతా దిగువకు వదిలేయనున్నారు. కాపువాడ ప్రాంతంలోని మత్తడి ప్రాంతంలో చెరువుకు గండి కొట్టారు అధికారులు. రోజుకు 500 క్యూసెక్ ల నీటి చొప్పున 15 రోజుల వ్యవధిలో చెరువు ఖాళీ చేసి నీరంతా దిగువకు విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ నీటిని దిగువన ముచ్చర్ల నాగరం చెరువుకు మళ్లిస్తారు. ఆ చెరువు నిండిన తర్వాత చలి వాగు ద్వారా దిగువకు వదిలేస్తారు. అయితే చెరువుకు గండి కొట్టి నీటిని దిగువకు వదిలే సమయంలో దిగువన ఎలాంటి ముంపు ముప్పు తలెత్తకుండా అధికారులు ముందస్తుగా అలర్ట్ చేశారు. చెరువు ఖాళీ చేయడం వరకు ఓకే.. మరి ఇందులో పూడిక తీసిన మట్టిని ఏం చేయాలి..? ఏం చేస్తారు..? ఎంత కేపాసిటీ మట్టి తీయాలి అనేది ఇప్పటివరకు అధికారుల వద్ద ఎలాంటి ముందస్తు ప్లానింగ్ లేదు. చెరువులో ఒక మీటర్ డెప్త్ తో ఒక లేయర్ మట్టి తొలగిస్తే ఇప్పుడున్న నీటి సామర్థ్యానికంటే అదనంగా 50 మెట్రిక్ క్యూబిక్ ఫీట్స్ పెరుగుతుందని భావిస్తున్నారు. తద్వారా భద్రకాళి చెరువు నీటి సామర్థ్యం 200 మెట్రిక్ క్యూబిక్ ఫీట్స్ లకు చేరుతుందని అంచనాలు వేస్తున్నారు.

### కృష్ణవేణి అలలపై సోమశిల-శ్రీశైలం లాంచి ప్రయాణం

ఇలా అందాల మధ్య ఎంతో ఆహ్లాదంగా సాగే ఆ జర్నీలో ఎన్నెన్నో విశేషాలున్నాయి. సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచి ప్రయాణం ఎన్నో మధురానుభూతుల సమ్మేళనం. పచ్చని కొండల మధ్యలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ ప్రవాహం.. నదీజలాల మీదుగా వచ్చే చల్లని పిల్లగాలులు. చుట్టూ దట్టమైన నల్లమల అడవులు. పక్షుల కిలకిలరావాలు. ఇలా కృష్ణమ్మ సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ఈ ప్రయాణం సాగుతోంది. సోమశిల నుంచి శ్రీశైలం వరకు వెళ్లే టూర్ ప్యాకేజీ తెలంగాణ పర్యాటక శాఖ ప్రారంభించింది. ఎక్కువ మంది పర్యాటకులు ప్రయాణించేలా డబుల్ డెక్కర్ తరహాలో ఏసీ లాంచీని ఏర్పాటు చేశారు. ఒక్కరోజులోనే టూర్ పూర్తయ్యేలా ప్లాన్ చేశారు అధికారులు. కృష్ణమ్మ సవ్వడుల మధ్య సాగే ఈ ప్రయాణంలో పర్యాటకులు మదురానుభూతి చెందుతున్నారు. ఈ ప్రయాణంలో చారిత్రక ప్రదేశాలు, కొండలు, జలపాతాలు కనిపిస్తాయి. అలా ముందుకు వెళ్లే కొద్దీ చూడ ముచ్చటైన అందాలు కనివిందు చేస్తూనే ఉంటాయి.

## ఓర్నీ..! సాక్షిగా కోర్టుకొచ్చాడు..

**చివరికి ముద్దాయిగా జైలుకెళ్లాడు.. అసలు మ్యాటర్ తెలిస్తే...**

**ఈ వ్యక్తి ఓ హత్య కేసులో సాక్ష్యం చెప్పేందుకు కోర్టుకు వచ్చాడు.. కట్ చేస్తే.. జడ్జి ఆగ్రహానికి గురై సరాసరి జైలు పాలయ్యాడు. అసలు ఇంతకీ ఆ మ్యాటర్ ఏంటో తెలిస్తే మీరు షాక్ కావడం ఖాయం.. ఆ వివరాలు ఇలా..**

ఒక హత్య కేసు.. కేసు కోర్టుకు వెళ్లింది.. సాక్ష్యం చెప్పడానికి ఓ పెద్దమనిషి వచ్చాడు.. అంతవరకు బాగానే ఉంది.. కానీ ఆ పెద్దమనిషి కోర్టు ఆగ్రహానికి గురయ్యాడు.. సాక్ష్యం చెప్పడానికి వచ్చి ఒక రోజు జైలు పాలయ్యాడు. జరిమానా కూడా అతని తలపై పడింది.




అతను చేసిన తప్పేంటో తెలుసా..! తప్ప తాగి కోర్టుకి వచ్చాడు.. అదే అతడ్ని జైలు పాలయ్యేలా చేసింది. మద్యం మత్తులో హత్య కేసులో సాక్ష్యం చెప్పడానికి కోర్టుకు వచ్చిన వ్యక్తికి ఒకరోజు జైలు, జరిమానా విధించింది అనకాపల్లి 11వ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు. అనకాపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రకటించిన వివరాల ప్రకారం.. సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ హత్య కేసులో తాపీ మేస్త్రీ అయిన గొర్లె సత్తిబాబు సాక్ష్యం చెప్పేందుకు సిద్ధమయ్యాడు. అనకాపల్లి పదో అడిషనల్ సెషన్స్ జడ్జ్ కోర్టుకు వెళ్లాడు. యాభై అయిదేళ్ల గొర్లి సత్తిబాబు స్వగ్రామం సబ్బవరం మండలం ఆదిరెడ్డిపాలెం గ్రామం. సాక్ష్యం చెప్పేందుకు వచ్చిన సత్తిబాబు కోర్టు ఆగ్రహానికి గురయ్యాడు. సత్తిబాబు తప్ప తాగి రావడంతో అనుమానం వ్యక్తం చేసిన కోర్టు వెంటనే వెరిఫై చేయాలని పోలీసులకు ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో అనకాపల్లి టౌన్ పోలీసులు సత్తిబాబుకు డ్రంకన్ టెస్ట్ చేశారు. మద్యం తాగి సాక్ష్యం చెప్పేందుకు వచ్చినట్టు తేలడంతో ఇన్స్పెక్టర్ టీవీ.విజయ్ కుమార్.. సత్తిబాబుపై పెట్టీ కేసు నమోదు చేశారు. అనకాపల్లి పరిధిలోని 11వ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు నిందితుడుని హాజరు పరచారు. దీంతో జడ్జి.. తప్ప తాగి సాక్ష్యం చెప్పేందుకు వచ్చినందుకు 24 గంటల ఖారాగార శిక్ష, 50 రూపాయల జరిమానా విధించారు. దీంతో నిందితుడు సత్తిబాబును అనకాపల్లి సబ్ జైలుకు తరలించామని అన్నారు అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ విజయ్ కుమార్. చూశారుగా.. కోర్టు ఆగ్రహానికి గురైతే అంతే సంగతులు. అందుకే కేవలం నిందితులకే శిక్ష కాదు.. కేసుల్లో సాక్ష్యం చెప్పేందుకు వచ్చినవాళ్ల ప్రవర్తన సరిగా లేకున్నా.. తాగి సాక్ష్యం చెప్పేందుకు వచ్చినా.. క్రమశిక్షణ లేకుండా వ్యవహరించినా కోర్టు ఆగ్రహానికి గురికాక తప్పదు.

## ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్స్
# హెూటల్ ప్రారంభోత్సవం

**మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ఎంపీ బైరెడ్డి శబరి**






**నంద్యాల నవంబర్ 08 సూర్యన్యూస్** నంద్యాల స్థానిక పద్మావతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్స్ హెూటల్ అధినేత నిచ్చెనమెట్ల సుబ్బరామయ్య ,కాకుమని కృష్ణ ఆదిత్య , కాకుమని నాగరిక ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాయుడు కుండ బిర్యాని పైన ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఆర్ ప్లాటినమ్ సల్ట్స్ హెూటల్ ను ప్రారంభించడం జరిగింది.

# శ్రీశైలంలో సీ ప్లేన్ ట్రయల్ రన్

**శ్రీశైలం నవంబర్ 08 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం శ్రీశైలం రానున్నారు. పర్యాటకరంగం అభివృద్ధిలో భాగంగా విజయవాడ నుండి శ్రీశైలం క్షేత్రానికి సీ ప్లేన్ ను



సీఎం ప్రారంభించనున్నారు. రేపు సీ ప్లేన్ లో సీఎం శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకోనున్నారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం విజయవాడ నుంచి శ్రీశైలం వరకు సీ ప్లేన్ ట్రయల్ రన్ నిర్వహించారు. శ్రీశైలం డ్యాం బ్యాక్ వాటర్ లో దాదాపుగా కిలోమీటర్ మేర నీటిలో ఈ విమానం ప్రయాణిస్తుంది. పాతాళగంగ వద్దకు చేరుకొని అక్కడనుండి రోప్ వే శ్రీశైలం చేరుకొని సీఎం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకొనున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.


## వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు
# జేఏసీ ఆధ్వర్యంలో చలో చీరాల



**ఆలూరు నవంబర్ 08 సూర్య న్యూస్ :** మాల మహానాడు కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప శుక్రవారం వి లేకర్లతో మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కు వెతిరేకంగా మల్లెల వెంకటరావు అధ్యక్షతన జరగబోయే చలో చీరాల కార్యక్రమాన్ని రాష్టంలో ని మాలల అన్ని సంఘాల నాయకులు వర్గాలుగా కాకుండ మాల ఉపకులాలన్నీ ఐక్యత చాటి రాయలసీమలో ఉన్న మాల సంఘాల నాయకులందరూ చీరాలలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వన్నూరప్ప పిలుపునిచ్చారు.

# చంద్రబాబు ను కలిసిన సత్యేంద్రప్రసాద్

**తాళ్ళపూడి నవంబర్ 08 సూర్య న్యూస్ :** 2006 లో తొలిసారి గా చంద్రన్న కలిసిన సత్యేంద్ర ప్రసాద్ మాట్లాడుతో ఓ చంద్రన్న 2006 లో మొదటి సారి మిమ్మల్ని కలిశాను




అప్పుడు మీరు ఉమ్మడి ఆంధ్ర రాష్టానికి మాజీ ముఖ్యమంత్రి నేను మా గ్రామానికి ఉప సర్పంచిని నేను తొలిసారి గా ఉపసర్పంచిని అయ్యిన తరు వాత మిమ్మల్ని కలిసినప్పుడు ఆ రోజున మీరు నాతో ఈ విధముగా మాట్లాడుతో యువత రాజకీయాల్లో ఉండాలి, ప్రజలకి సేవ చెయ్యాలి అని అంటు మీరు మాట్లాడిన మాటలు ఈ రోజుకి కూడా నాకు స్ఫూర్తినే ఇచ్చాయి అంటు ఆయన దగ్గర నుండి వెళ్ళేటప్పుడు మాత్రం రాజకీయం కత్తి మీద సాములాంటిది జాగ్రత్త గా ఉండాలి అంటు నువ్వు చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చావు అని అంటు చిన్న చిరునవ్వు నవ్వుతో ఆయన ఆరోజుల్లోనే రాజకీయ ఊబిలో కూరుకుపోయానని, రాజకీయ ముసళ్ళు మధ్య జీవనం సాగిస్తున్నానని తెలియలేదని ఇక్కడ ఎవడికి నచ్చినట్లు వాడు రాజకీయం చేస్తాడని తెలియజేశారు అని అంటు చంద్రన్న రాజకీయములో మీరు ఊహించినట్లు క్రింద స్థాయిలో లేదని కార్యకర్త ప్రతి రోజు నలిగిపోతూనే ఉన్నాడు అంటు మీ ఆశయాలు బతకాలి అంటే క్రింద స్థాయిలో ఉన్న కార్యకర్తల ఆశయాలు బతకాలి అని టిడిపి యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్రప్రసాద్ తెలిపారు .

## వైభవంగా శివాలయం
# ప్రథమ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 08 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మండల కేంద్రమైన జి.కొండూరులో వేంచేసి ఉన్న శ్రీశ్రీ పార్వతీదేవి సమేత అమృత



లింగేశ్వర స్వామి వారి దేవస్థానం (శివా లయం) ప్రథమ వార్షికోత్సవం శు క్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమంలో మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు కి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. శివాలయ ప్రథమ వార్షికోత్సవ మహెూత్సవాన్ని కమిటీ సభ్యులు కన్నులపండువగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పూజలు, హెూమాలు నిర్వహించారు. అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానికులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సత్ప్రవర్తనను అలవర్చుకోవాలి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట నవంబర్08 సూర్యన్యూస్** విద్యార్థులు చదువుతోపాటు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సొంత నిధులతో కొనుగోలు చేసిన యూనిఫాంలను శుక్రవారం విద్యార్థినులకు పంపిణీ చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పిల్లలందరికీ చదువుతో పాటుగా క్రమశిక్షణ కూడా అలానే ఉండాలని, క్రమశిక్షణ తో మంచి పిల్లలుగా ఉండాలని, ఎల్లప్పుడూ మంచిమాటలు వినాలని,చెడు అలవాట్లు మానుకోవాలని,ఆరోగ్యకరంగా ఉండటానికి యోగ లాంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను చూసి వారి ఎంతో కష్టపడి చదివిస్తున్న వారి కష్టాలను చూసైనా వారి కష్టాలను తీర్చాలని,ఇప్పుడు సమాజం లో డబ్బు సంపాదించడం లో పోటీ ఉందని, మీరు అలా కాకుండా మంచి చేస్తూ, మంచి చేయడంలో పోటీ



పడాలని, కన్న తల్లిదండ్రులను,పుట్టిన ఊరిని, చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పుడు మర్చిపోకూడదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మహిళలను చదువు మాత్రమే నిలబెడుతుందని,మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇంటర్మీడియట్ పిల్లలకు యూనిఫాం లేక ఇబ్బంది పడుతున్నారని ప్రిన్సిపాల్ తన దృష్టికి తీసుకువచ్చారని, తాతయ్య చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఏ ఆడపిల్లకు కష్టం వచ్చినా తోడుగా ఉంటామని, మంచిగా చదువుకునే పేద పిల్లలకు భవిష్యత్తు లో ఉన్నత విద్య అందించడం లో సహాయం చేస్తానని తెలియజేశారు. ఎన్ని కార్యక్రమాలు చేసిన రాని ఆనందం ఈరోజు తనకు కలిగిందని, సంతృప్తిగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ చిట్టి బాబు, ప్రిన్సిపల్ వాణి, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు,నోముల రఘు, దువ్వల రామకృష్ణ, గింజపల్లి కృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును సందర్శించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట నవంబర్ 08 సూర్యన్యూస్** నియోజకవర్గంలోని వత్సవాయి మండలం కన్నె వీడు గ్రామంలో చిల్లకల్లు న్యూ హెూప్ మినిస్ట్రీస్ వారు శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈ శిబిరాన్ని సందర్శించారు. న్యూ హెూప్ మినిస్ట్రీస్ ద్వారా పేద ప్రజలకు చేస్తున్నటువంటి సేవలను తాతయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యూ హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ ప్రభుదాస్ ఫిలిప్,వడ్లమూడి రాంబాబు,కర్నాటి రఘు,ఆదిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు సీడ్స్ వారి సంధ్య 9359-9తో
# అధిక దిగుబడి

**కోదాడ నవంబర్ 08 సూర్య న్యూస్** మండలం లోని తొగర్రాయి గ్రామానికి చెందిన ఎలమర్తి బాబు అనే రైతు సాగు చేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య 9359-9వరి పై శు



క్రవారం క్షేత్ర ప్రదర్శన నిర్మించడం జరిగింది. సేల్స్ మేనేజర్ నాగయ్య మాట్లాడుతూ గత 50 సంవత్సరాల పైగా రైతులకు నాణ్యమైన,ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందించడం ద్వారా ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి. అందులో భాగంగా వచ్చిన .సంధ్య




9359-9 మంచి ఫలితాలు ఇస్తూ అగ్గి తెగులు,దోమపోటు తట్టుకుంటుంది అన్నారు. వర్షానికి గాలికి కిందపడదు సమర్థవంతంగా తట్టుకుంటది. ప్రతికంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి అధికంగా వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. డీలర్ మాట్లాడుతూ ఖర్చు తక్కువ దిగుబడి అధికం అన్నారు. కార్యక్ర మంలో డీలర్ పోతురాజు నరసింహారావు, రైతులు బాలబోయిన ఏడుకొండలు,పోతురాజు చంద్రయ్య,జడయాదగిరి మునగ మధు,గూడెపు రామారావు,నూజివీడు సీడ్స్ ఎండియోస్ బి.వీరబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పశు పోషకులకు ఆర్థిక భరోసా

**కిసాన్ క్రెడిట్ కార్డుల పథకంలో రుణాలు**

**నంద్యాల నవంబర్ 08 సూర్య న్యూస్:** పశుపోషణ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న పాడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. పశువులకు దాణా, మేత, మందులు కొనాలంటే



చేతుల్లో డబ్బులు ఉండాల్సిందే. చాలామంది రైతులు సకాలంలో డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రూ. 10 వేలు కావాలన్నా అధిక వడ్డీలను అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఈ పరిస్థితుల నుంచి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం పశు కిసాన్ క్రెడిట్ కార్డులకు శ్రీకారం చుట్టింది. సక్రమంగా కార్డును వినియోగించుకుంటే ఎలాంటి వడ్డీ భారం లేకుండా ఆర్థిక అవసరాలను తీర్చుకోవచ్చు. సాధారణంగా క్రెడిట్ కార్డులు మాదిరిగానే వినియోగించుకోవచ్చు. పాడి రైతులు తమకు సొమ్ము కావాల్సినప్పుడు నగదు తీసుకొని అవసరాలు తీర్చుకోవచ్చు. ఈ కార్డు ద్వారా గరిష్టంగా 3 లక్షల వరకు రుణం అందిస్తారు. రూ 1,60,000 వరకు ఎలాంటి పూచి కత్తు అవసరం లేదు. ఏడాదిలోపు క్రమం తప్పకుండా చెల్లిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా చలో మూడు శాతం చొప్పున వడ్డీ రాయితీ ఇస్తారు మిగిలిన ఒక్క శాతం రైతులు చెల్లిస్తే సరిపోతుంది. పాడి రైతులు ఈ కార్డుల అవసరాలు తీర్చుకోవచ్చు. 1,60,000 వరకు రుణం అందిస్తారు. అధిక వడ్డీ భారం తగ్గుతుంది ఈ కార్డులు పొందడానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలి.

## ఎస్సీ కాలనీ నీటి సమస్య
# పరిష్కరించాలి:డివైఎఫ్ఐ

**నందవరం నవంబర్ 08 సూర్య న్యూస్** నందవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న మంచి నీళ్ల సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా



పంచాయతీ అధికారి భాస్కర్ కు వినతిపత్రం అందజేశరు. ఈ సంద ర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, రంగప్ప మాట్లాడుతూ. నందవరం లోని ఎస్సీ కాలనీలో దాదాపు మూడు వందల కుటుంబాలు నివసి స్తున్నాయని ,ఆ కాలనీలో గత ఐదు సంవత్సరాల నుండి త్రాగునీరు నీళ్లు రాకపోవడంతో ప్రతిరోజు ఉదయం 5గంటలకే బస్ స్టాండ్ దగ్గరికి వచ్చి మంచినీళ్ళ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యపై పచయితీ,మండల పరిషత్ అధికారులను కలిస్తే మీ కాలినికి ప్రత్యేకంగా బోరు వేషము వాటి ద్వారా వచ్చిన నీళ్లు మాత్రమే మీ కాలినికి వస్తాయి అంటూ సమాధానం ఇస్తున్నారని అన్నారు. గతంలో ఊరిలోని అన్ని కాలనీలకు వచ్చే నీళ్లు మాకు వచ్చేవని ఇప్పుడు ఈ బోరు నుండి వచ్చే నీళ్లు దుర్వాసన, ఉప్పునీరు ఉండటం వల్ల చాలా మంది వాటిని త్రాగి అనారోగ్యం బారిన పడుతున్నారని ఎన్ని సార్లు చెప్పినా అధికారాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆ వచ్చే నీళ్లు కూడా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ పేరుతో రాకుండా వారం రోజుల నుండి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తమరు జోక్యం చేసుకొని మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని తెలియజేశారు. ఆ సమస్య పరిష్కారం కాకపోతే గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన దిగుతామన్నారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ నాయకులు సురేష్, మల్లేష్ ,కిషోర్ ,పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీల ను రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేయడంపై
# పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ**

**కర్నూలు నవంబరు 08సూర్య న్యూస్** ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలను రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేయడంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ రిజిస్ట్రేషన్ ఆపరేటర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరి యంలో "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్" కు వచ్చే అర్జీల తప్పులు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేసేలా కంప్యూటర్ ఆపరేటర్లకు జిల్లా రెవెన్యూ అధికారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్"కు వచ్చే దరఖాస్తులకు తప్పులు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి మ్యాపింగ్ చేయు విధానంపై కంప్యూటర్ ఆపరేటర్లకు ఈరోజు శిక్షణ ఇవ్వడం





జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ నందు తప్పులు లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత వచ్చిన అర్జీ ఏ డిపార్ట్మెంట్ సంబంధించినదని తెలుసుకొని ఆ డిపార్ట్మెంట్ వారికి పంపించేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల సమయం వృధా కాకుండా నిర్ణీత సమయంలోనే అర్జీదారునికి సమస్య పరిష్కరించవచ్చన్నారు. వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై కంప్యూటర్ ఆపరేటర్లకు, అవగాహన కల్పించడంతో పాటు పిజిఆర్ఎస్ లో అప్లోడ్ చేసిన తప్పుడు ఎండార్స్మెంట్స్ పై పిజిఆర్ఎస్ ,కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 09 నవంబర్, 2024

# తోక చుక్కల శాస్త్రవేత్త హెలీ జయంతి

**తాళ్ళపూడి నవంబర్ 08 సూర్య న్యూస్ :** మండలంలోని రాగోలపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం తోక చుక్కల శాస్త్రవేత్తగా



పేరెన్నికగన్న ఎడ్మండ్ హెలీ జయంతి నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు హెలీ చిత్ర పటంవద్దనివాళులుఅర్పించారు. ప్రధానోపాధ్యాయులు దుర్గారావు హెలీ గురించి వివరిస్తూ హెలీ 1656 నవంబర్ 8న లండన్ దేశంలో పుట్టాడు ఈయన ఖగోళ శాస్త్రం, భూగర్భ శాస్త్రం, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రాలలో మంచి ప్రావీణ్యుడు 300లకు పైగా నక్షత్రాలపై పరిశోధనలు చేసాడు. తోక చుక్కల కక్ష్యలను లెక్కగట్టడమే కాకుండా మరెన్నో పరిశోధనలు చేశారు కొత్త నక్షత్రాలను కనుగొన్నారు. రాయల్ సొసైటీ పిలిచి మరీ సభ్యత్వం ఇచ్చింది సముద్రంపై వాతావరణం, గాలివాటం, ఋతు పవనాలు, సముద్ర నీరు తదితర అంశాలపై పరిశోధనలు చేశారు వివిధ తోకచుక్కల గమనంలో ఉన్న సారూప్యతను కనుగొన్నారు 76 లేక 77 సంవత్సరాలకు ఒకసారి భూమికి దగ్గరగా వస్తుందని, కంటికి కనిపిస్తుందని చెప్పారు. ఆయన చెప్పినట్లుగానే 1757లో తోకచుక్క కనిపించింది ఆయన మాటలు నిజమయ్యే సరికి ఆయన భూమి మీద లేరు అప్పటి నుండి ఆ తోక చుక్కను హెలీ తోక చుక్కగా పిలుస్తున్నారు. ఈయన భూమికి సూర్యునికి మధ్య దూరాన్ని కొలిచేందుకు మార్గదర్శనం చేశారు. భూమి వయస్సు, ఇంద్ర ధనస్సు పై పరిశోధనలు చేసాడు ఈ విధంగా చరిత్రలో నిలిచారు 1742 జనవరి 14న మరణించారు విద్యార్థులు కూడా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు.

# జడ్పిటిసి నీలం భాస్కర్ కు నోటీసులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 08 సూర్య న్యూస్** బుక్కరాయసముద్రం మండల జడ్పిటిసి నీలం భాస్కర్ కు రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది జడ్పిటిసి నీలం భాస్కర్ గత



ప్రభుత్వంలో మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో అభివృద్ధి కోసం పనిచేసినందుకు ప్రస్తుత టిడిపి ప్రభుత్వం కక్షగట్టి నోటీసులు జారీ చేసిందన్నారు. ప్రజల చేత జడ్పిటిసి గా ఎన్నుకోబడిన తనపై టిడిపి ప్రభుత్వం రాజకీయంగా కక్షగట్టి మానసికంగా వేధింపులకు గురి చేస్తోందని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో క్రియా శీలకంగా పనిచేస్తున్నందుకు, కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకు రాష్ట్ర సైబర్ కమీషనర్ రేట్ నుంచి నోటీసులు జారీ చేపించేలా టిడిపి ప్రభుత్వం కక్షపూరిత నిర్ణయాలు తీసుకుందని మండిపడ్డారు ప్రజలకు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మంచి చేయాలే తప్ప ఇలా ప్రతిపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతి నిదులపై కక్షపూరితంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. మండలంలో జడ్పిటిసి భాస్కర్ తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు సాకే లక్ష్మీనారాయణ, నిమ్మల భాస్కర్ కు నోటీసులు వచ్చాయని ఆయన తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల నిరసన ప్రదర్శన

**జగ్గయ్యపేట నవంబర్ 08 సూర్యన్యూస్** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద




నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయం, కార్మిక శాఖ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను గత ప్రభుత్వం మెమో నెంబర్ 1214 ఇచ్చి ఆపివేసింది. పథకాలు అమలు కోసం గత ఐదు సంవత్సరాలుగా అనేక ఆందోళన చేసినప్పటికీ పట్టించుకోలేదు. నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బోర్డుని పనిచేయించి పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో కూడా ప్రకటించింది. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు సంక్షేమ బోర్డు స్క్రూటినీలో వేలాదిమంది కార్మికులు మంజూరైన పథకాలు పరిహారాలు కూడా అందక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వేలాది మంది వలస కార్మికులు వచ్చి పనిచేస్తున్నారు. వారికి ఆధార్ కార్డు ఇక్కడ లేదనే పేరుతో సంక్షేమ బోర్డులో చేర్చుకోవడం లేదు వారికి ఎలాంటి పథకాలు అందటంలేదు. గతంలో ప్రతిపక్షంలో ఉండగా కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేస్తున్న సందర్భంగా కార్మికులకు మద్దతు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు పట్టించుకోవటం లేదు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ భవన నిర్మాణ కార్మికుల కార్డులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ రామనాథం, కోట రవికుమార్, బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు ఉపేంద్ర, శ్రీనివాసరెడ్డి, భాషా తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకమైన వైద్యాన్ని అందించాలి

**మంత్రి సత్య కుమార్**

**కాకినాడ బ్యూరో నవంబర్ 08సూర్య న్యూస్** కాకినాడ ఆసుపత్రికి వస్తే వైద్యం బాగా అందిస్తారని నమ్మకం కలిగించేలా రోగులకు వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆరోగ్య




శాఖ మంత్రి పి సత్యకుమార్ సూచించారు. రోగులకు నమ్మకం కలిగిన వైద్యం అందించి సేవలను ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆకాంక్షించారు. శుక్రవారం కాకినాడ లోని నూకాలమ్మ గుడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్వే సంజీవిని ఆసుపత్రిని మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ప్రస్తుతం వైద్యం పేదలకు చాలా దూరంలో ఉందన్నారు. దాని వల్ల పేద ప్రజలు చాలా రకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేద ప్రజలు ఇబ్బంది కలగకుండా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులను సేవలను పెంచి వాటిని మెరుగుపరుస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ఎలక్షన్ చేసి వైద్యం దూరం చేసింది అన్నారు. మేడ్వే సంజీవని ఆసుపత్రిలో ఇంకా పేదలకు ప్రభుత్వమందించే వివిధ రకాల సేవలు తెల్లకార్డుదారులకు అందించేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను మంత్రి దృష్టిలో ప్రస్తావించగా దీనిపై త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ), సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), మెడ్వే వ్యవస్థాపకుడు టి పలనియప్పన్, మెడ్వే సంజీవని ఆసుపత్రి అధినేత డాక్టర్ నెక్కంటి సూర్య ప్రకాష్ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం 4 వ బ్రిడ్జి పై ట్రాఫిక్ సి.ఐ. చింతా వారి చేతివాటం..!

## విధులుకు డుమ్మా కొట్టి, అనధికారిక వసూళ్లు..!...గతంలో ఒక ప్రజా ప్రతినిధి చెంప పగులగొట్టిన మారని తీరు...!

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 08 సూర్య న్యూస్:–** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ నరసింహ కిషోర్ ఐ.పి.యస్. ఎక్కడ కూడా అవినీతికి తావు లేకుండా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయన నిజాయితీ కి మారు పేరు అనడం లో ఎటువంటి సందేహం లేదు. అయన పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని, అయన సిబ్బందికి సూచనలు ఇస్తూనే వున్నారు, ఆయన అతి మంచితనం కారణంగా కొంతమంది సిబ్బంది వారు తీరు మార్చుకోవడం లేదు. రాజమహేంద్రవరం ట్రాఫిక్ విభాగంలో సిబ్బంది నిజాయితీగా పనిచేస్తున్నారు, అన్ని రకాల వాతావరణ పరిస్థితులలో కష్టపడి పనిచేస్తున్నారు, కానీ ఈ మధ్య అటాచ్మెంట్ మీద రాజమహేంద్రవరం ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఒక సి.ఐ. గారు రోజువారీ సంపాదన 2 లక్షలు రూపాయలు పై మాటే, ఈ సి.ఐ. గారు గతములో కోనసీమ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో అప్పటి ప్రభుత్వం లో వున్న యం.పి. గారు అందరు చూస్తుండగానే ఈ సర్కిల్ సార్ చెంప పగలగొట్టారు. అప్పటిలో ఈ సి.ఐ. గారు సర్వీసు రివాల్వర్ తో కాల్చుకుని ఛస్తాను అని నానా హంగామా చెయ్యడం రాష్ట్రం లో పెద్ద సంచలన వార్త అయ్యింది. గతములో ఈ సర్కిల్ సార్ గోకవరం యస్.ఐ. గా పనిచేసినప్పుడు గంజాయి వ్యాపారస్తులు తో ములాఖాత్ అయ్యి, సొమ్ములు బాగానే సంపాదించారు. ఆ సమయంలో ఒక డి.యస్.పి. స్థాయి అధికారితో కలసి, గంజాయి మామూళ్ల తిస్కోడానికి నిరాకరించిన నలుగురు కానిస్టేబుల్స్ పై పోలీసు ఉన్నతాధికారులకు తప్పుడు రిపోర్టు పంపి వి.ఆర్. కి పంపించడం అప్పటిలో తూర్పుగోదావరిజిల్లా పోలీసు శాఖలో పెద్ద చర్చ అయ్యింది. వివరాలు లోకి వెళ్తే అల్లూరు





సీతారామరాజు జిల్లా కు చెందిన గొల్లబాబు అనే ఒక బొలెరో గూడ్స్ వాహనం డ్రైవర్ తన బొలెరో వాహనం నంబర్ ఎపి.05 టి.ఎఫ్. 2295 నంబర్ గల వాహనం పై ఈ నెల 5 వ తేదీ అర్ధరాత్రి కొవ్వూరు వైపు నుండి, రాజమహేంద్రవరం వైపు కు వస్తుండగా, రాజమహేంద్రవరం నాలుగవ బ్రిడ్జి దాటగానే ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు అతని వాహనాన్ని అపి, డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట బ్రీతింగ్ అనలైజర్ తో అతనిని పరీక్షించారు. బ్రీతింగ్ అనలైజర్ లో రిడింగ్ ఎంత వచ్చిందో అతనికి చూపించకుండానే, ఆ డ్రైవరును వాహనం తో సహా స్టేషన్ కు తీసుకుని వెళ్తామని బెదిరించినారు, అంతేగాక అతనిని డబ్బులు డిమాండ్ చేశారు. అప్పటికే కొంతమంది లారీ డ్రైవర్లు ను ఇదేవిధముగా చెక్ చేసి, వాళ్ళతో అక్కడ వున్న కానిస్టేబుల్స్ బేరసారాలు చేస్తున్నారు. ఇంతలో చింతా సి.ఐ. గారు అక్కడకు జీపులో వచ్చి ఆ కానిస్టేబుల్స్ తో ఏదో మాట్లాడి, కొంచెం ముందుకు వెళ్లి ఆగారు. గొల్లబాబు భయపడి చేసేది లేక పండు అనే తన కుమారుడికి ఫోన్ చేసి విషయం చెప్పగా, గొల్లబాబు కుమారుడు పోలీసు వారు ఇచ్చిన ఒక ఫోన్ పే నంబర్ కు ఏడువేల ఏడువందల రూపాయలు ఫోన్ పే చెయ్యగా, అక్కడ వున్న కానిస్టేబుల్ ఒకరు ఈ విషయం బయట చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి అని, హెచ్చరించి అతనిని వదలి వేశారు. వాస్తవానికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో అపరాధ రుసుము కోర్టు ద్వారానే చెల్లించవలసి ఉంటుంది. పోలీసు వారు ఇచ్చిన నంబరుకు ఫోన్ పే చేసిన ప్రతి లావాదేవికి డబ్బులు స్వీకరించే వ్యక్తి రెండు వందలు రూపాయలు కమిషన్ తీసుకుంటాడు అని, అతని పేరు పెనుగొండ దుర్గా ప్రసాద్ అని ఇతనిని విశ్వసనీయ సమాచారం. వాస్తవానికి ఆ రోజు ఆ సి.ఐ. నైట్ డ్యూటీ తాడిపత్రు గ్రామంలో రావిచెట్టు సెంటర్ వద్ద డ్యూటి నిర్వర్తించవలసి ఉండగా, అక్కడకు ఎందుకు వచ్చారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న? టోల్ గెట్ దగ్గర నవంబర్ 5 వ తేదీ సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు కొవ్వూరు టోల్ ప్లాజా దగ్గర సి.సి. టివి. కెమెరాలు పరిశీలించినట్లయితే ఆ రోజు ఎవరెవరి వాహనాలు టోల్ గెట్ దాటి రాజమహేంద్రవరం వైపు వచ్చినవి, అనే విషయాలు, అలాగే దుర్గా ప్రసాద్ బ్యాంక్ మరియు ఫోన్ పే లావాదేవీలు, చింతా వారి దగ్గర వున్న అనధికారిక బ్రీతింగ్ ఎనలైజర్ మిషన్ యొక్క వివరాలు సేకరించినట్లయితే మరిన్ని చీకటి కోణాలు బయటికి వచ్చే అవకాశం వుంది. ఈ సర్కిల్ సార్ తన వాహనంపై ఏర్పాటు చేసుకున్న ప్రయివేట్ డ్రైవర్ కు నెలకు లక్ష రూపాయలు జీతం ఇస్తారు అని మరొక సమాచారం ప్రభుత్వాలు, పోలీసు ఉన్నతాధికారులు త్రాగి వాహనాలు నడపకూడదు అని మంచి ఉద్దేశ్యంతో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఇలాంటి అవినీతి అధికారులు దుర్వినియోగం చెయ్యడం, పైగా అనధికారికంగా నిర్వర్తిస్తుండటం క్రమ శిక్షణ కలిగిన పోలీసు శాఖలో అస్సలు క్షమించరాని నేరం. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయి.

### జిల్లా డిసిసి మధుసుదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి

# గుంతకల్లు నాయకులు చేరిక

**గుంతకల్లు నవంబర్ 08 సూర్య న్యూస్ :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు సంఘం నాయకులు అనంతపురం నగరంలోని కాంగ్రెస్ పార్టీ





కార్యాలయంలో జిల్లా డిసిసి అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి గుంతకల్లు పట్టణానికి చెందిన మాజీ రైతు సంఘం నాయకులు ముసల రెడ్డి గారి తిమ్మారెడ్డి, మాజీ పిసిసి సభ్యులు గాలి మల్లికార్జున తోపాటు 30 మంది పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన తిమ్మారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది పేద ప్రజలకు ఎన్నో పథకాలు అందించిందని వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ ప్రజలందరికీ ఎంతో ఉపయోగపడిందని ఇందిరమ్మ ఇల్లులు అనేకమంది పేదలకు ఇవ్వడం జరిగిందని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని మళ్లీ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీలోకి చేరడం జరిగిందని తమ వంతు గా పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు అత్యధికంగా పెంచారని తక్షణమే విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పార్టీలకు చేరిన గుంతకల్లు నాయకులు తిమ్మారెడ్డి ,గాలి మల్లికార్జున తో పాటు 30 మంది నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుల్ఫరోష్ జిలాన్ , బంటనహాల్ మోహన్, ఖాదర్ వలీ ,రామ్ రెడ్డి ,చంద్ర,కుల్లయ్య, ప్రతాప్, అబిశేక్ తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం కు 142 అర్జీలు

**పాడేరు నవంబరు 08 సూర్య న్యూస్:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేధికకు 142 వినతులు అందాయి.



జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. కె. పద్మలత సంయుక్తంగా అర్జీదారుల నుండి 142 వినతులను స్వకరించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి అధికారులు చొరవ చూపించాలన్నారు. నిర్ణీత కాల పరిమితిలో ఫిర్యాదులను పరిష్కారం చూపాలన్నారు. పాడేరు మండలం తోటల మామిడి గ్రామస్తులు పాంగి నాగేశ్వరరావు, పాంగి కృష్ణారావు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని వినతి పత్రాలను సమర్పించారు. పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ చీడిపుట్టు గ్రామం ఎం.పి.పి పాఠశాల కు పక్కా భవనం, కిచెన్ షెడ్డు, మరుగు దొడ్లు నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. పెదబయలు మండలం జర్సింగి గ్రామానికి చెందిన జె. కృష్ణారావు, అల్లం, వెల్లులి పేస్ట్ తయారీ యూనిట్ మంజూరు చేయాలని దరఖాస్తును అందజేసారు. చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ రేగళ్ల గ్రామస్తుడు మర్రి శ్రీను చెక్ డ్యాం మరమ్మతులు చేపట్టి సాగునీటి సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. డుంబ్రిగుడ మండలం కొర్రాయి సర్పంచ్ పూజారి కొములు కొర్రాయి ప్రదాన రహదారిలో వంతెన నిర్మాణానికి 2021 శంకుస్థాపన చేసారని నేటికి పనులు ప్రారంభించలేదని వంతెన నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. పెదబయలు మండలం కిముదుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు వంటారి చంటిబాబు మూడు చక్రాల స్కూటీ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం ఆడాకుల గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కూనిశెట్టి చిన తాతయ్య వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు జి.డేవిడ్ రాజు, కె. వేణు గోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, ఎల్ డి ఎం మాతు నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి ఉప సంచాలకులు ఎల్. రజని, ఎస్.డి. సి భవాని ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు. ఐసి డి ఎస్ పి.డి. సూర్య లక్ష్మి

# దౌల్తాపురంలో గోకులం షెడ్డు ప్రారంభం

## క్వాలిటీతోనే గోకులం షెడ్లు నిర్మాణాలు చేపట్టాలి







**రాయలసీమ కోఆర్డినేటర్**
**నవంబర్ 08 సూర్యన్యూస్**

చిప్పగిరి మండలంలోని దౌల్తాపురం గ్రామంలో రూ 1.80 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గోకులం షెడ్డులో శుక్రవారం గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ, ఎంపీడీవో అల్లా ప్రకాష్, ఏ పీ ఓ జుబేర్ అహ్మద్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మొట్టమొదటిగా మండలంలో దౌల్తాపురం గ్రామంలో గోకులం షెడ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఇంకా మండలంలో గోకులం షెడ్డు నిర్మాణాలు త్వర తగిన చేపట్టాలని వారు టెక్నికల్ అసిస్టెంట్లకు కాంట్రాక్టర్లకు ఆదేశించారు. నిర్మాణాల్లో క్వాలిటీ కచ్చితంగా చేపట్టాలని సూచించారు. మొదటగా గోకులం షెడ్ కు రిబ్బన్ కట్ చేసి టెంకాయ కొట్టి పూజ చేశారు. అనంతరం సర్పంచు, ఎంపీడీవోను గ్రామస్తులు శాలవా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం టిడిపియువ నాయకులు మేకల రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతాంగాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని దృడ సంకల్పంతో గోకులం రైతులకు ఏర్పాటు చేయించి పాడి పశువుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం అదృష్టకరమన్నారు. మున్ముందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను రైతులకు తీసుకువచ్చి వారి వారి అభివృద్ధికి శ్రీకారం తిడుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు మారుతి, అంజి, నాగేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుధీర్ కుమార్, రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు విద్యా కమిటీ చైర్మన్ నెట్టికంటయ్య,లక్ష్మన్న, ప్రభాకర్, కృష్ణారెడ్డి, రాజశేఖర్, తో పాటు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు ప్రయోజనాలు

**తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్**

**దేవనకొండ నవంబర్ 08 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చునని ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ కార్యకర్తలకు సూచించారు. 100 సభ్యత్వంతో రూ. 5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా సభ్యత్వ కార్యక్రమాన్ని రూపొందించింది తెలుగు దేశం పార్టీ. అంతేకాక..రూ. లక్షతో శాశ్వత సభ్యత్వం పొందేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. అని పార్టీ కార్యకర్తలకు లబ్ధి చేకూరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తూ వస్తుంది అని పేర్కొన్నారు. దేవనకొండ నుంచి వచ్చిన నాయకులు వీరభద్ర గౌడ్ కు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత చారు రామంజి, వార్డ్ మెంబర్ కుక్కల కాసిం, తిమ్మయ్య, బాలకృష్ణ, గోవిందు, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 14 న జరిగే ప్రజాపోరును

# జయప్రదం చేయండి : సిపిఎం

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 08 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా ఈనెల 14 వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ప్రజాపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి పిలుపునిచ్చారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శుక్రవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపు చేయడంలో విఫలం చెందాయనీ, రాష్ట్రంలో మహిళలపై, బాలికలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో విద్యుత్ భారాలు మోపి ప్రజలపై ఆర్థిక భారం పడేసే దుర్మార్గపు ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 14 న విజయవాడ లో జరిగే ఆందోళనలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు షేక్ గౌస్ మియా ఎస్ రామనాథం గ్రామస్తులు జిల్లా ప్రకాశం భాష తదితరులు పాల్గొన్నారు.



# ముద్దాయి అరెస్ట్

**ఐదు లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

**కాకినాడ బ్యూరో నవంబర్ 08 సూర్య న్యూస్** ప్రజలు ఇల్లు వదలి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళం కప్పలు బయటకు కనిపించకుండా వెయ్యాలని కాకినాడ రూరల్ సీఐ డిఎస్ చైతన్య కృష్ణ ప్రజలకు సూచించారు. శుక్రవారం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో సిఐ చైతన్య కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. ఇటీవల కాలంలో దొంగతనానికి పాల్పడుతున్న పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు ఐదు లక్షలు విలువ చేసే 59 గ్రాములు బంగారం, 1189 గ్రాములు వెండిని ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేసామని తెలిపారు. ముద్దాయిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్సై కే వీరబాబు, క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.



# ఏరుకొల్లులో రీసర్వే గ్రామ రెవెన్యూ సదస్సు

**భూ రీసర్వే ద్వారా లోటు పాట్లు సరిచేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం**

**గ్రామస్తులు నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మార్వో వై నాగరాజు**

**దుత్తలూరు నవంబర్ 08 సూర్య న్యూస్** దుత్తలూరు మండలం ఏరుకొల్లు సచివాలయంలో శుక్రవారం రీసర్వే గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ గడిచిన గత అక్టోబర్ నెల 19వ తేదీ నుంచి మండలంలోని పలు గ్రామాల్లో రీసర్వే గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని అన్నారు. ఈ మేరకు గ్రామంలో ఏదైనా భూ సమస్యలు విస్తీర్ణం తేడాలు, పట్టాదారు పేర్లు, జాయింట్ ఎలక్ట్రిమ్స్, ఇటువంటి లోటు పాట్లు ఏమైనా ఉన్నట్లయితే అటువంటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించుకొనువచ్చని అన్నారు. అనంతరం భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ ఇదొక మంచి పరిష్కార దిశగా ప్రభుత్వము మరొక సారి ఇటువంటి మంచి అవకాశం కల్పించిందని అన్నారు. కాబట్టి భూమి ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామ సభలో వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఇందులో భాగం గా తదుపరి కార్యక్రమాలు వివరాలు మేరకు నవంబర్ 12వ తేదీ నర్రవాడ లో షెడ్యూల్ ప్రకారం రీసర్వే కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస లక్ష దీపోత్సవం


**గణపతి పూజ, గోపూజ నిర్వహించిన వేమిరెడ్డి దంపతులు...ప్రత్యేక ఆకర్షణగా అయోధ్య రామాలయం, త్రయంబకేష్వర్ జ్యోతిర్లింగం**

**ముచ్చటగొల్పుతున్న 20 అడుగుల శివ రూపం...మైదానమంతా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాట్లు**

**వర్షాన్ని సైతం తట్టుకునేలా భారీ షెడ్ల నిర్మాణం...భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని వసతుల కల్పన**

**నెల్లూరు నవంబర్ 08 సూర్య న్యూస్**

జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవం వైభవంగా ప్రారంభమైంది. నెల్లూరు పార్లమెంట్







సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం శివ నామస్మరణల మధ్య గణపతి పూజతో ప్రారంభించారు. ముందుగా మైదానానికి వచ్చిన వేమిరెడ్డి దంపతులకు, వేమిరెడ్డి కోటారెడ్డి కి కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై గణపతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొని పూజ నిర్వహించి ఆశీసులు అందుకున్నారు. అనంతరం స్ఫటిక లింగానికి మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం చేశారు. శ్రీ త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, అయోధ్య రామ మందిరం నమూనా ఆలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని వివరించారు. గత 8 ఏళ్లుగా కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షానికి ఇబ్బంది పడకుండా భారీ షెడ్లు నిర్మించామని వివరించారు. ఈ మూడు రోజులు దీపాలు వెలిగించి భగవంతుడి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం, ఆకాశ దీపం, లక్ష దీపోత్సవ కార్యక్రమం, మహా శివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు ఉంటాయని వివరించారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... మా వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి వస్తున్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం జరుగుతుందన్నారుజ. ప్రతి సంవత్సరం విష్ణువు, శివుడికి సంబంధించి ఒక్కొక్క ఆలయ నమూనాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ సంవత్సరం నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయ నమూనా, అయోధ్యలోని రామాలయం నమూనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు 20 అడుగుల ఎత్తున్న శివుడి విగ్రహాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దామని వివరించారు. కార్తీక మాసంలో వ్రతాలు, నోములతోపాటు దీపారాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రజలందరికీ విష్ణువు, శివుడి ఆశీసులు అందాలన్న ఉద్దేశంతో ఈ లక్ష దీపోత్సవాన్ని ఇంత ఘనంగా చేపట్టామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులతో కలిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టామని, భక్తులకు నూనె, వత్తులు, సహా దీపాలు ఇక్కడే అందిస్తామని వివరించారు.

## 16న చలో విజయవాడ కార్యక్రమాన్ని

# జయప్రదం చేయండి..

**గడ్డం నరసింహులు మాదిగ**

**ప్రొద్దుటూరు నవంబర్ 08 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ఎర్రన్నకోటాలో ఎమ్మార్పీఎస్ (బ్రహ్మయ్య మాదిగ వర్గం) ఆధ్వర్యంలో 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ, మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగలు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకై అలుపెరుగని పోరాటం చేస్తూ మా కోరికలు తీర్చమని అనేక ప్రభుత్వాలను కోరిన చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తూ ఎస్సి వర్గీకరణకు అనుకూల వాతావరణం కల్పించడం లేదు ఈ సందర్భంగా ఉరుసు పాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 16న నిర్వహించే సభను విజయవంతం చేయాలని మాదిగల ఆకాంక్ష కళను ప్రభుత్వాలు సహకారం చేయాలని ఎంతోమంది ప్రాణత్యాగంతో ఉద్యమం ఏర్పడిందని ప్రకాశం జిల్లా ఈదుమూడి లో పుట్టిన ఉద్యమం ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమంలో ఎందుకు సాగుతుందని మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలకి ఉందని తక్షణమే ఎస్సీ వర్గీకరణ జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎమ్మార్పీఎస్ కోరుతావుందని సుప్రీంకోర్టు తీర్పును రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని ఎంఆర్పిఎస్ గా కోరుతున్నాం లేదంటే ఢిల్లీ నుండి గల్లి వరకు మాదిగల సత్తాల్సిన అవసరం ఎంతైనా ఉందని తక్షణమే ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతోంది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బ్రహ్మయ్య వర్గం జిల్లా మహిళా అధ్యక్షురాలు చిన్నమ్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎరుకలయ్య ,రంగనాయకులు ,బెనర్జీ ,నారాయణ ,రామంజి ,రమేష్ ,విద్యార్థి నాయకులు జగన్ ,శ్రీకాంత్ ,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## బచ్చల వీర ప్రతాప్ ఆధ్వర్యంలో

# టిడిపి పార్టీ సభ్యత్వం నమోదు

**ప్రొద్దుటూరు నవంబర్ 08 సూర్య న్యూస్**

స్థానిక పట్టణంలోని 13 వ వార్డు నందు శుక్రవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.



వార్డు నందు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వల్ల ప్రయోజనాలు ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. వార్డు లను ప్రజలు కూడా ఆసక్తిగా నమోదు కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు చల్లా రాజ గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమం

**చిలమత్తూరు (రూరల్) నవంబర్ 08సూర్య న్యూస్ :** అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలు మేరకు సోమఘట్ట పంచాయతీలోని శ్రీ మధుగిరి లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం వద్దకు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తి గత కార్యదర్శి సురేంద్ర బాబు , పిఎ బాలాజీ , చిలమత్తూరు మండలం జనసేన మండల కన్వీనర్ చిన్నా ప్రవీణ్, టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, ఏవి రమణ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబెర్ అగ్గి శ్రీనివాసులు, మండల నాయకుడు ఆంజనేయులు, మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తిప్పారెడ్డి, బేకరీ గంగాధర్, అంజినప్ప, శ్రీదేవి, నందీశప్ప, తదితర టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పర్యాటక కేంద్రంగా ఊర చెరువు

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట నవంబర్08 సూర్యన్యూస్** ఊర చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు. పట్టణాన్ని ఆనుకొని ఉన్న ఊర



చెరువును మరియు పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఊర చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తామని చుట్టుపక్క పరిసర ప్రాంతాలన్నీ చెత్త లేకుండా చెరువులు సైతం అభివృద్ధి పరుస్తామని అన్నారు. చెరువులో పేరుకుపోయిన తూటాను ఇప్పటికే తీసివేసేందుకు కృషి చేస్తున్నామని అకాల వర్షాల వల్ల చెరువు చుట్టుపక్కల మొత్తం గడ్డి పెరిగిపోయి వాకింగ్ ట్రాక్ పై నడిచేందుకు వీలు లేకుండా ఉందని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వాకింగ్ ట్రాక్ను పునరుద్ధరిస్తామని తెలియజేశారు. అలాగే చెరువు చుట్టుపక్కల ఉన్నవారు ఎవరు కూడా ఇంటిలో చెత్తను చెరువు పరిసర ప్రాంతాలు విసిరేయకుండా మున్సిపాలిటీ వారి ఆటోలో వేయాలని కొంతమంది ఆకతాయిలు రాత్రి సమయంలో ఇక్కడ మద్యం సేవిస్తున్నారని ప్రజలు తెలియజేశారని,ఇకనుండి రోజు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్సైకు తెలియజేయడమైనదని అన్నారు. నిరుపయోగంగా పడి ఉన్న బీసీ కమ్యూనిటీ భవనంను త్వరలోనే ఆక్షన్ ద్వారా ఎవరికో ఒకరికి శుభకార్యాల నిమిత్తం కేటాయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కమిషనర్ రామ్మోహన్, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రావు, సూర్యదేవర రాంప్రసాద్, సామినేని మనోహర్, గొట్టె నాగరాజు, వేదులాపురి సైద, కర్ల జోజి, పూసల పుల్లారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, షేక్ మాబ్మియా ,గాలం శ్రీను, షేక్ అక్బర్, పితాని శ్రీనాథ్, కావేటి కోటి, మార్తి అచ్చయ్య, సర్వేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**దౌల్తాపురం సచివాలయం ఆకస్మిక తనిఖీ**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 08 సూర్య న్యూస్** సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాలను దిక్కారం చేసి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పు వని చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దౌల్తాపురం సచివాలయం ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాలను ఏ విధంగా పాటిస్తున్నారని ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అని అడిగి



తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పకుండా తప్పవు అన్నారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సమయపాలన ప్రతి ఉద్యోగి పాటించాలని సూచించారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేందుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్ కుమార్, రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న, సిబ్బంది పాల్గొన్నారు.

### మఠం శివాలయం పునర్నిర్మాణంలో
# కీలక ఘట్టం

**జగ్గయ్యపేట నవంబర్ 08 సూర్యన్యూస్ :** పట్టణంలో పాలేటి ఒడ్డున పునర్నిర్మిస్తున్న మఠం శివాలయానికి వినియోగించే కృష్ణ శిలలు ఈ నెల 11వ తేదీ సోమవారం జగ్గయ్యపేటకు రానున్నాయని దేవస్థానం ట్రస్ట్,ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు



తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు ఘట్టి సాయి మాట్లాడుతూ నేపాల్ లోని పశుపతి నాథ్ దేవాలయం తరహాలో 16 స్తంభాలతో సర్వతోభద్ర మండల విధానంలో ప్రపంచంలోనే రెండవదిగా ఈ దేవస్థానం నిర్మాణం జరపాలని కంచి కామకోటి మూలమ్నాయ సర్వజ్ఞ పీఠాధిశ్వరులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారు ఆదేశించారని,వారి ఆదేశాల మేరకు నిర్మాణం జరుగుతుందని తెలిపారు కృష్ణశిలల ఆగమనాన్ని పురస్కరించుకొని 11న సోమవారం ఉదయం 10 గంటలకు చిల్లకల్లు రోడ్డులోని సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద నుంచి శోభాయాత్రగా దేవస్థానం నిర్మాణస్థలికి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భగవత్ బంధువులు,హిందూ బంధువులు శోభాయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని,తదనంతరం బాలాలయం వద్ద జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.నిర్మాణ కమిటీ ప్రతినిధులు నీలిశెట్టి వాసు, దోగుపర్తి రాము, సంకా భాస్కర్, సిమ్మసత్తి మల్లి తదితరులు మాట్లాడుతూ కృష్ణ శిలల ఆగమన శోభాయాత్రకు పట్టణ ప్రముఖులు జగ్గయ్యపేట ఎమ్మె ల్యే శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య)ను, శ్రీ గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ చిట్టా లక్ష్మి నరసింహ శాస్త్రి, వేదపండితులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ తో పాటుఅనేకమందినిఆహ్వానించామని,భక్తులంతా పాల్గొని శ్రీ స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.ఈ సందర్భంగా శోభాయాత్ర కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల పేర్లతో
## లబ్ది దారుల కాతాలో నేరుగా నగదు జమ

**పోస్టల్ సూపరింటెండెంట్ కె. క్రిష్ణ**



**గోపాలపురం నవంబర్ 08 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తపాలా శాఖ లు సంయుక్త గా ఇందుకోసం ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు (ఐ పి పి బి) ఖాతాలను నవంబర్ 15 వరకు తెరిచేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారు. స్థానిక జిల్లా యంత్రాంగం సహకారం తో గ్రామ వార్డు సచివాలయం స్థాయిల్లో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నారు. డివిజన్ లో నిరుపయోగం గా ఉన్న 2.50 లక్షల ఖాతాలను పునరుద్ధరించడంతో పాటు కొత్త ఖాతాలను తెరవడంజరుగుతుందన్నారు. డివిజన్ లో ఉన్న 229 పోస్టాఫీసుల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని18 ఏళ్లు నిండిన పౌరులందరూసద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ కె. క్రిష్ణ కోరారు.

### సోషల్ మీడియా కార్యకర్తలపై
## అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం

**వైకాపా మహిళ నాయకురాలు లక్ష్మీపార్వతి**

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 08సూర్య న్యూస్** వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందంటూ వైకాపా పార్టీ మహిళా నేత



లక్ష్మీపార్వతి ధ్వజమెత్తారు.సోషల్ మీడియా కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్ట్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. చంద్రబాబు చేసిన పాపాలకేమీ తక్కువలేదని, అలాంటి వ్యక్తి ఇవాళ వైసీపీని ఉన్మాదుల కర్మాగారం అంటున్నాడని లక్ష్మీపార్వతి తెలిపారు. "మీకంటే ఉన్మాదులు ఎవరైనా ఉన్నారా? ఒక్కసారి 1993 నుంచి చూసుకుందాం.. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి నన్ను బూచిగా చూపారు. లక్ష్మీపార్వతి ఓ రాజ్యాంగేతర శక్తి అని ప్రచారం చేశారు. లక్ష్మీపార్వతి కారణంగానే ప్రభుత్వాన్ని మేం స్వాధీనం చేసుకున్నామని మొత్తం నామీదే నిందలు మోపారు. ఆ రోజున 75 ఏళ్ల వయసులో ఎన్టీఆర్ ను ఎంతో క్షోభకు గురిచేసి, ఆయనను పరలోకానికి పంపించావు. మీకు తోడు ఈనాడు పత్రిక. పిచ్చి పరాకాష్ఠకు చేరిందో, అంతకుమించిన స్థాయికి చేరిందో కానీ... అప్పటినుంచి సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని మీరిద్దరూ ఆడుతున్న నాటకాన్ని, మీ దుర్మార్గమైన చర్యలను ఎప్పటికప్పుడు అడ్డుకోవడానికి ఎవరో ఒకరం వస్తూనే ఉన్నాం. అయినప్పటికీ మీలో మార్పేమీ లేదు. ఈ ప్రపంచంలో ఎవరైనా మారతారేమో కానీ... చంద్రబాబు, ఈనాడు వంటి పనికిమాలినవాళ్లు ఎప్పటికీ మారరు. ఈనాడును చెత్తబుట్టలో వేయాలని ఎన్టీఆర్ ఎప్పుడో చెప్పారు. అలాంటి, చెత్తబుట్టలో వేయాల్సిన పేపర్ ను అడ్డుపెట్టుకుని ఈ రోజు మీరు ఆడుతున్న నాటకాలు స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ఇప్పుడు రామోజీ లేకపోయినా ఆయన కొడుకు తయారయ్యాడు. జగన్ ప్రభుత్వంలో మార్గదర్శిపై కేసు వేస్తే, ఈ ప్రభుత్వం దాన్ని వెనక్కి తీసుకుంది. ఈ కేసులో మేం పాలుపంచుకోవడంలేదని చెప్పింది. ఆ రోజు ఎన్టీఆర్ గారు, నేను ఎంతో కష్టపడి అధికారాన్ని సాధించుకున్నాం. సోషల్ మీడియా లేని ఆ రోజుల్లో కూడా పేపర్లో నీచమైన రాతలు రాయించారు. ఇంతకంటే ఉన్మాద చర్య ఇంకొకటి ఉంటుందా? ఇవన్నీ మేం అంటున్న మాటలు కాదు... చంద్రబాబు నాకంటే పెద్ద నటుడు అని, అతడికి రామోజీ తోడయ్యాడు... ఇద్దరూ కలిసి ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారు అని ఆ రోజున ఎన్టీఆర్ కూడా అన్నారు. ఎన్టీఆర్ గారు నిన్ను తిట్టని తిట్టు లేదు. ఆడియోలు, వీడియోలతోనూ తిట్టారు. దాన్ని బట్టే నువ్వెలాంటి వాడివో అర్థమవుతుంది" అంటూ లక్ష్మీపార్వతి సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు.

## జీవన శైలి లో మార్పులతో ఆరోగ్యం పదిలం

**రాయదుర్గం నవంబర్ 08 సూర్య న్యూస్** అసంక్రమిత వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా నివారణ సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.



శుక్రవారం ఫ్రైడే డ్రైడే పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి అసంక్రమిత వ్యాధుల పై ఎన్సీడీ సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. వైద్య సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు సహకరించి అన్ని ఆరోగ్య విషయాలు వారికి తెలియజేయాలని సూచించారు క్యాన్సర్ వ్యాధి నిర్ధారించేందుకు ఇంటి దగ్గరే స్కానింగ్ చేయనున్నట్లు చెప్పారు అనుమానిత కేసులను అనంతపురంలోని అంకాలజీ డిపార్ట్మెంట్ కు పంపడం జరుగుతుందని తెలిపారు క్రమం తప్పని నడక, ఆకుకూరలు కూరగాయలు అధికంగా భుజించుట, శరీర బరువు నియంత్రణలో ఉంచుకోవడం తో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించుకోనుట, ధూమపానము మానేయట వంటి జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్ లక్ష్మీ నరసమ్మ, శాంతి కుమారి హెల్త్ సెక్రటరీ మమత, సరోజ, రూప, ఆశ కార్యకర్తలు జ్యోతి, విజయలక్ష్మి, పద్మ, అంజనమ్మ, సుశీల పాల్గొన్నారు.

# మండలంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

**బుక్కరాయసముద్రం నవంబర్ 08 సూర్య న్యూస్** మండలంలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి







నందు డాక్టర్ ఆర్ వినోద్ కుమార్ మెడికల్ ఆఫీసర్ సమక్షం లో హై రిస్క్ గర్భవతులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రతి గర్భవతికి రక్తపరీక్ష, బీపీ పరీక్ష ఎత్తు బరువు పరీక్ష నిర్వహించారు అలాగే రక్తహీనతలో ఉన్న గర్భవతులకు ఐరన్ సు క్రోజ్ ఎక్కించడం అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ లు రాసివ్వడం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు కాల్షియం మాత్రలు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రతి నెల 8 వ తేదీన కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు పరీక్షల నిమిత్తం వచ్చు గర్భవతులందరికి మాజీ సర్పంచ్ భీమిరెడ్డి గారి బాలనాగిరెడ్డి ఉచిత భోజనం వసతి కల్పించున్నారు అదేవిధంగా ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి వారి సిబ్బంది అన్నదాతలకు కృతజ్ఞతలు తెలియజేసినారు . ఆరోగ్య విద్యా బోధకురాలు ఎస్ .పర్వీన్ , ఇక్కడికి వచ్చిన గర్భవతు లందరికి లింగ వివక్షత పై అవగాహన మరియు 18 సంవత్సరాలు నిండక మునుపే గర్భవతులు అయిన యెడల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది అని చెప్పడం జరిగింది. మరియు సూపెర్వైసర్ బి. శ్రీదేవి అవసరమైన గర్భవతులకు పోషకాహారం పై కౌన్సిలింగ్ అవగాహన కలిగించారు ఈ కార్యక్రమం లో టీ. మోహన్ బాబు సి హెచ్ ఐ .శ్యామల స్టాఫ్ నర్సు, శ్రీధర్ ఫార్మాసిస్ట్, ఎల్ టి.కరుణాకర్, వెంకటేష్ రమేష్ , ఎం .ఎల్. హెచ్. పి. లు,ఆశాలు హాజరు కావడం జరిగింది.

### భౌతికశాస్త్ర విభాగ విద్యార్థుల
## సేవలు అమోఘం

**రాయదుర్గం నవంబర్ 08 సూర్య న్యూస్** కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యయన విద్యార్థినీ,విద్యార్థులు 30 రోజులపాటు శ్రీ రామకృష్ణ వృద్ధాశ్రమం లోనీ







వృద్ధులకు పోషకాలతో కూడిన వివిధ రకాల ఫలాలని అందజేశారు. శుక్రవారం రాయదుర్గం పట్టణం 30 రోజులపాటు కళాశాలకు చెందిన భౌతిక శాస్త్ర విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా ఆశ్రమాన్ని సందర్శించి వారికి సేవ చేయడం జరిగిందని అన్నారు . నెల రోజులపాటు ఈ కార్యక్రమం చేసినందుకు విద్యార్థిని విద్యార్థులకు రామకృష్ణ వృద్ధాశ్రమం మేనేజర్ జయంతి సురేష్ ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్. రఘురామ మూర్తి మాట్లాడుతూ మానవ సంబంధాలన్నీ అధ్వాన్నంగా తయారవుతున్న ఈ రోజుల్లో మా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఈ విధంగా వృద్ధులకు సేవ చేసి భవిష్యత్తులో తమ తల్లిదండ్రులకు సేవ చేసుకునేందుకు అలవాటుగా దీన్ని స్వీకరిస్తారని భావిస్తున్నామని , ఈ సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించినందుకు వృద్ధాశ్రమం యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా జయంతి సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఈ విధమైన సేవా భావం కలిగి ఉండడం అనేది ఈ కాలంలో గొప్ప విషయమని వీరిని ప్రశంసా పత్రం ద్వారా అభినందిస్తున్నానని విద్యార్థిని విద్యార్థుల అధ్యాపకుల హర్షధ్వానాల మధ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలుగు జఅధ్యాపకు లక్ష్మీనారాయణ భౌతిక శాస్త్ర అధ్యాపకులు జి.సి.వె ప్రసాదు , దొడ్డ నాగప్ప ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు జి. కోదండరాములు డి. నారాయణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై దరఖాస్తు స్వీకరణ

**విడవలూరు నవంబర్ 08 సూర్య న్యూస్ :** విడవలూరు మండలం పెదవులు పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.రీ సర్వే పరిష్కారం ఎవరికి ఎంత భూమి



రావాలో రీ సర్వే చేసి ఇస్తామని అలాగే ఇటువంటి సమస్యలను తీరుస్తామని అలాగే 80 అర్జీలు వచ్చాయి. తొందర్లోనే అర్జీలకు పరిష్కారం చేస్తామని ఎక్కువ అర్జీలు వచ్చాయని అలాగే పార్లపల్లి లో 50 అర్జీలు వచ్చాయని పరిష్కారం తొందరలోనే చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### సచివాలయ హెల్త్ సెక్రటరీల...
## సమస్యలు పరిష్కరించండి

**జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

**పాడేరు నవంబర్ 08సూర్య న్యూస్:** సచివాలయం హెల్త్ సెక్రటరీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు ఎల్ సుందర్రావు అధ్యక్షతన సమావేశం






నిర్వహించారు .ముందుగా సమావేశంలో జిల్లా నూతనంగా కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులు – ఎం వి వి ఎస్ కుమారి, ప్రధాన కార్యదర్శి – తులబోతి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరం అధ్యక్ష కార్యదర్శులు సమావేశాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... సచివాలయ హెల్త్ సెక్రటరీ యొక్క సమస్యలను ఎవరు పట్టించుకోవడంలేదని, ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కావడం లేదని వ్యక్తం చేశారు.ముఖ్యంగా సచివాలయం హెల్త్ సెక్రటరీలు సచివాలయంలోనే ఫేషియల్ అటెండెన్స్ వెయ్యాలని నిబంధన వలన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వైద్య ఆరోగ్యశాఖ విదులే వేరే శాఖకు సంబంధించిన అదనపు విధులను కూడా చేయాలని సచివాలయం సిబ్బంది చెబుతున్నారని, ఆ విధి నిర్వహణలో పాల్గొనలో లేదో తెలియని పరిస్థితి ఉందని, వైజాగ్ శాఖలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు యూనిఫామ్ ఎలావెన్స్ ఇస్తుండగా అదే సాకులు ఎదురుచూస్తూ నిర్వహిస్తున్న సచివాలయం హెల్త్ సెక్రటరీలకు మాత్రం యూనిఫాంలు ఇవ్వకపోవడం దారుణమైన విషయమని వెంటనే ఇవ్వాలని, హెల్త్ సెక్రటరీ లకు ప్రమోషన్ కల్పించాలని, సీనియర్ లిస్టులో జరుగుతున్న అవకతవతాల విషయమై పలుమార్లు అధికారులకు తెలియపరిచిన నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని, కావున తక్షణమే ఈ సమస్యలపై దృష్టి సారించకపోతే హెల్త్ సెక్రటరీ అందరు కూడా నిరసన కార్యక్రమాలు చేయవలసి ఉంటుందని దానికి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు పత్రిక ముఖంగా తెలియజేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎల్. సుందర్రావు మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జిల్లా హెల్త్ సెక్రటరీ లేక సమస్యలను వెంటనే అధికారులు పరిష్కారం చేయాలని , నిర్లక్ష్యం వహిస్తే రానున్న రోజుల్లో ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. స్థానిక అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.నూతన కార్యవర్గంగా అల్లూరి జిల్లా హెల్త్ సెక్రటరీల గౌరవ అధ్యక్షులుగా శెట్టి. నాగరాజు సిఐటియు, కోశాధికారిగా – అంబికా, ఉపాధ్యక్షురాలుగా – కృష్ణవేణి సహాయ కార్యదర్శిగా – అనిత రాణి మరియు 11 మండలాల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది.

## చంద్రబాబును కలిసిన కర్నూలు జిల్లా వాసి


**నందవరం నవంబర్ 08 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తాడేపల్లిలోని సచివాలయంలో శుక్రవారం కలిసినట్లు కర్నూలు జిల్లా నందవరం



మండలం గంగవరం గ్రామానికి చెందిన కాజా తెలిపారు. ఈ సందర్భంగా తమ గ్రామం గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు అని కాజా తెలిపారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి నందవరం మండలంలో అలాగే తమ గ్రామం గంగవరంలో అభివృద్ధి గురించి అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నాడని సీఎంతో పేర్కొన్నట్లు కాజా తెలిపారు. నది తీర గ్రామమైన తమ ప్రాంతాలకు రివర్ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలని సీఎంను కోరినట్లు కాజా తెలిపారు .2009 వరదలు తమ గ్రామాలను తీవ్రంగా నష్టపోయామని సీఎంతో పేర్కొన్నట్లు కాజ తెలిపారు. స్వతహాగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా తమ అధినేత చంద్రబాబు నాయుడును కలిసినందుకు ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# రైతులకు ట్రాన్స్ఫార్మర్ వెంటనే అందించాలి- సీపీఐ

**రాయదుర్గం నవంబర్ 08 సూర్య న్యూస్ :** ట్రాన్స్ఫార్మర్ వెంటనే అందించాలని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా నిర్వహించారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని రైతు సమస్యలను ఏ ఈ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు సిపిఐ కార్యవర్గ సభ్యులు కొత్రస్ మాట్లాడుతూ సంవత్సరాలు కొద్ది పెండింగ్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వెంటనే రైతులకు మంజూరు చేయాలి.రాయదుర్గం కనేకల్ బొమ్మనహాళ్ గుమ్మఘట్ట హీరేహాళ్ మండలలో దాదాపు కొన్ని వందల సంవత్సరాల రైతులు డీడీలు విద్యుత్ శాఖకు చెల్లించి సంవత్సరాలు కొద్దీ అయినా ఇప్పటివరకు రైతులకు రకాలంలో ట్రాన్స్ఫార్మర్ అందజేయకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారు నియోజవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు బోర్లు వేసుకుని డ్రిప్పు పైపులు విత్తనాలు కొనుగోలు చేసి ట్రాన్స్ఫార్మర్ వస్తే సాగు చేయడానికి మొదలుపెడతామనుకున్నా రైతులకు ట్రాన్స్ఫార్మర్ రాకపోవడంతోఇబ్బందులు పడుతున్న రైతులు అప్పు తెచ్చుకుని కొనుగోలు చేసిన వసువులకు వడ్డీలు కూడా చెల్లించుకోలేకపోతున్నమంటూ ఆందోళన వ్యక్తం చేశారు ట్రాన్స్ఫార్మర్ రాకపోవడం వల్ల కొంతమంది కాంట్రాక్టర్లు చేతిలో పడి రైతులు విలవిల



కొట్టుకుంటున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు వాటిపై విద్యుత్ శాఖ అధికారులు నిఘా ఉంచాల్సిన బాధ్యత ఎంతో ఉందని రైతులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ప్రతి ఒక్కరికి రైతులకు మంజూరు చేసేలాగా వారికి అందజేసేలాగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉందని అన్నారు.రాయదుర్గం మండలంలోని కి చెందిన కొండాపురం లక్ష్మీ తిప్పేస్వామి కు సంబంధించి డి డి చెల్లించిన సంవత్సరాలు కొద్దీ అవడంతో వారికి సకాలంలో పంటలు సాగు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలై మనోవేదన అనుభవిస్తున్న సందర్భాలు ఉన్నాయి ఇలాంటి రైతులు రాయదుర్గం మండలంలోని కాకుండా నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నారని తెలిపారు వెంటనే ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలని భారత కమ్యూనిటీ పార్టీ సిపిఐ గా విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రైతులకు సకాలంలో ట్రాన్స్ఫర్ అందజేయక పోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆందోళనకు పిలిపిస్తామని విద్యుత్ శాఖ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్గన్న, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు కుమార్ తేజ, సిపిఐ నాయకులు చౌడప్ప, రైతులకు చెప్పే స్వామి లక్ష్మణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలలో అండర్ 19 కి ఎంపిక



**దేవనకొండ నవంబర్ 08 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని గుడిమిరాళ్లకు చెందిన ప్యాపిలి రామకృష్ణ, మహాలక్ష్మి దంపతుల కుమారుడు వేణు ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 6 నుంచి 8 వరకు నెల్లూరు జిల్లాలో జరిగిన కబడ్డీ పోటీల్లో వేణు ప్రథమ స్థానంలో గెలుపొంది రాష్ట్ర స్థాయి నుంచి అండర్ 19 కి (జాతీయస్థాయి )ఎంపికయ్యారని పీఈటీలు హరికృష్ణ, బాబు నాయక్ లు తెలిపారు. గ్రామస్థులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రంగస్వామి విద్యార్థి వేణుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాజమండ్రి రిచ్ పాయింట్స్ వద్ద ఖచ్చితంగా క్యూ లైన్ పాటించాలి

**50 శాతం ఆన్లైన్, 50 శాతం ఆఫ్ లైన్ లో సరఫరా చేపట్టాలి: కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 08 సూర్య న్యూస్:** కోటిలింగాల రీచ్ వద్ద ఇసుక బుకింగ్, సరఫరా విధానం ను ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లాలో మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, తదితరులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇసుక రిచ్ స్థాయి ని బట్టి రోజుకు కనీసం వెయ్య నుంచీ రెండు వేల మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వకాలు చేపట్టి అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇసుక డీసీల్టేషన్ రిచ్ , ఓపెన్ రిచ్ ల ద్వారా కనీసం 30 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లకి, మైన్స్ అధికారులకి స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు.





రిచ్ పాయింట్స్ వద్ద ఇసుక బుకింగ్ విధానం, సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించినా అటువంటి వారి విషయంలో ఉపేక్షించేది లేదని కలెక్టరు పి ప్రశాంతి హెచ్చరించారు. ఇసుక పాయింట్స్ వద్ద క్యూ లైన్స్ పాటించాలని, రిచ్ ఇంచార్జులకి స్పష్టమైన మార్గదర్శకాల ను ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని తూ ఛ పాటించండి అని పేర్కొన్నారు. ఇప్పటికే బోట్స్ మ్యాన్ సొసైటి లకి రిచ్ లను కేటాయించామని, వారు ఆమేరకు త్రవ్వకాల నిర్వహించాలని, లేని ఎడల వారికీ ఇచ్చిన అనుమతులు రద్దు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ తనిఖీ సందర్భంలో పాయింట్స్ వద్ద రికార్డులను పరిశీలించడం జరిగింది. డేటా వివరాలు నమోదు, ట్రక్కు షీట్, జీపీఎస్ ట్రాకింగ్ సాఫ్ట్వేర్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరు వెంట ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వా లక్ష్యం: ఎమ్మెల్యే బివి

**నందవరం నవంబర్ 08 సూర్యన్యూస్** గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్రెడ్డి అన్నారు. అలాగే ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తీరుస్తామని, తెలిపారు. శుక్రవారం మండలం లోని గురజాల మరియు రాయచోటి గ్రామల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సంద్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే వీధుల్లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అధికారులు ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. గ్రామంలో జల్ జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటింటికి తాగునీటి కొళా యిలు ఏర్పాటు చేస్తామన్నారు.





అనంతరం గ్రామ ప్రజలు ఇండ్ల స్థలాలు, పారిశుద్ధ్యం, కొత్త రోడ్లు మరియు రోడ్ల విస్తరణ, త్రాగునీరు సరఫరా మరియు విద్యుత్ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారు. గురుజాల గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్న రాముడు, మాజీ మార్కెట్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వారాహి విడవలూరు ఫార్మర్ కంపెనీ ఆధ్వర్యంలో

# జై భారతి ఉచిత మెడికల్ క్యాంప్

**విడవలూరు నవంబర్0 8 సూర్య న్యూస్** విడవలూరు మండలం వావిళ్ళ గ్రామం గ్రామంలో అలగనాథ స్వామి దేవస్థానం నందు వారాహి విడవలూరు ఫార్మర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో జై భారతి మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే సర్వ సభ సమావేశం జరిగింది ఈ సమావేశంలో కంపెనీ గురించి వివరించారు భారతీయ కిసాన్ సేవ డైరెక్టర్ కుమార్ స్వామి మాట్లాడుతూ ఈ కంపెనీ ఫార్మర్లకు ఉపయోగపడు తుందని రైతునుంచే కొనచ్చని ఎక్కడ చూసినా కల్తీ జరుగుతుందని రైతు నుంచి కొంటె నాణ్యత ఉంటుందని అలాగే బియ్యం రైతు నుంచి కొనబడి ఆడించిన బియ్యం తింటే మంచిదని రేట్లు కూడా తగ్గుతాయని ఈ ఎఫ్ ఎస్ ఐ ప్రారంభించటం చాలా మంచిదని చాలా ఉపయోగపడుతుందని కల్తీ లేకుండా శనగ నూనె వస్తుందని ఆరోగ్యంగా ఉంటారని వచ్చే సంవత్సరం లేపు 750 మందిని చేర్చుకొని ఇంకా ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని అన్నారు స్టార్ట్ ఇడవలూరులో స్టార్ట్ చేసిన తర్వాత 400 ఇత్తనాలు వడ్లు అమ్మమని ఇంకా అమ్ముతావని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి రెడ్డి కుమార్ స్వామి, మిర్యాల రాఘవరెడ్డి , ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.







# మన్యం గాయకునికి న్యూఢిల్లీ డెస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ

**డాక్టరేట్ ప్రదానం...గిరిజనులకె అంకితం చేస్తున్న మన్యం గాయకుడు**

**పాడేరు నవంబర్ 08 సూర్య న్యూస్:** మన్యం గాయకునికి న్యూఢిల్లీ డెస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ. డాక్టరేట్ ప్రదానం చేసింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రాంతానికి చెందిన దుడ్డు లక్ష్మయ్య కుమారుడు దుడ్డు సత్యనారాయణ మన్యం గాయకునిగా సుపరిచితుడు గిరిజన ప్రాంతంలో నెలకొన్న సమస్యలు, గిరిజనులు ఎదుర్కొంటున్న బాధలు ఇలా అనేక సమస్యలపై ఒకవైపు పాదయాత్ర చేసి ఉద్యమ రూపంలోను మరో వైపు గాన రచనతో పాటల రూపంలోను అధికార్లకు విన్నవిస్తు ఇటు గిరిజనులకు చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్న పార్టీ, సంఘం, కుల మత వర్గ బేధం లేకుండా గత ఐదేళ్లుగా నిస్వార్థం తో అనేక సేవాకారక్రమాలు చేస్తూ, అందరూ బాగుండాలి. అందులో నేనుండాలి అన్న భావనా తో, నాటి తన గ్రామ చైతన్య పాదయాత్ర నుంచి, నేటి పాటల ప్రస్థానం వరకు మన్యం వాసులకు ఎన్నో రకాలుగా చైతన్యం చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా, వివిధ రాజకీయ పార్టీల నుండి వచ్చిన అవకాశాలను సైతం సున్నితంగా తిరస్కరించి, తన రచన, కలం, గళంతో మన్యం సమస్యలకు పాటల రూపంలో చైతన్యం చేస్తూ, మన్యం వాసుల కష్టాలను అధికారులు, ప్రజాప్రతినిధులకు చేరవేస్తూ మన్యం లో మన్యం గాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో నిస్వార్థ సేవకుడి సేవలను గుర్తించి న్యూఢిల్లీ డెస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేసేందుకు గాను పిలుపునిచ్చారు. ఈ విషయం తెలుసుకొన్న మన్యం వాసులలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు అభిమానుల ఆనందం వ్యక్తం చేస్తు అభినందనలు తెలిపారు. మన్యం గాయకుడు, డాక్టరేట్ గ్రహీత దుడ్డు.సత్యనారాయణ ను సూర్య న్యూస్ ప్రతినిధి శుక్రవారం కలిసి ముచ్చటింగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి కృషి చేసిన నాకు గుర్తించి నాకు డాక్టరేట్ ఇవ్వడం సంతోషకరమే.. కాని ఇది మన్యం ప్రజలకు అంకితం చేస్తున్నానని బాగ్వొవెద%శీ%తో అన్నారు. దీని స్ఫూర్తిగా తీసుకుని రాబోయే రోజుల్లో ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని అన్నారు. నాతో పాటు నా గాన రచన బృందం మర్రి సత్తిబాబు, మర్రి .సుబ్బారావు, మర్రి. మల్లేశ్వరరావు, కిల్లో. వెంకట్రావు లు న్యూ డిల్లీ వచ్చారని, వారి సహాయ సహకారాలు కూడా ఇందులో ఉందని అన్నారు. సినీ రంగంలో గాన రచనకొరకు పిలుపు వచ్చినా సున్నితంగా తిరస్కరించానాని, గిరిజన ప్రాంతంలో సేవా చేయడమే నా ముందున్న ప్రధాన లక్ష్యమని అన్నారు. కావున రాబోయే కాలంలో మరి కొంతమంది యువకులను తీర్చిదిద్దుతానని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.








### ఉచిత ఇసుక పెద్ద మోసం ప్రజలను ముంచిన

# కూటమి ప్రభుత్వం

**వైఎస్ఆర్సిపి తన్నీరు నాగేశ్వరరావు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 08 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో యదేచ్ఛగా ఇసుక దోపిడి చేస్తున్నారని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు లో లేదు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగమే అధికారులు అమలు చేస్తున్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ కనుసన్నల్లో ఎంపీ కేశినేని చిన్ని బినామీగా జగ్గయ్యపేట నందిగామ నియోజకవర్గ లలో ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. ఇటీవల పెనుగంచిప్రోలు లో ప్రభుత్వం అనుమతినిచ్చిన ఇసుక క్వారీలలో పెద్ద పెద్ద మిషన్లతో లారీలలో ఇసుక ఎగుమతి చేస్తుండగా అనిగండ్లపాడు కు చెందిన తెలుగుదేశం నాయకులు అడ్డుపడిన సంఘటన వాస్తవం కాదా..? నియోజకవర్గాల అభివృద్ధికి ఎంపీ పనిచేయాలి తప్ప ఇలా డబ్బు సంపాదన కోసం వ్యవస్థలను నిర్వీర్యం చేయకూడదు. ఇటీవల వర్షాలు వలన పొలాలు రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వాటి మీద ఎంపీ దృష్టి పెట్టి అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లాలి ఎన్నికల హామీలలో ఉచిత ఇసుక ఇస్తామని చెప్పిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటుతున్న సామాన్యుడికి ఇసుక అందించే పరిస్థితి రాష్ట్రంలో లేదు. రోజు వందలాది లారీలలో అక్రమంగా ఇసుకను తరలిస్తూ లక్షలాది రూపాయల దండుకుంటున్నది కూటమి పెద్దలు కాదా? ఇప్పటికైనా ఎంపీ ఆయన అనుచరులు అక్రమ ఇసుక రవాణానుఆపకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమని తన్నీరు అన్నారు. ఈ యొక్క సమావేశానికి పాల్గొన్న జడ్పిటిసి ఏసుపోగు దేవమణి, ఎంపీపీ కొలుసు రమాదేవి, దుబ్బాక పల్లి సర్పంచ్ నగేష్, పెనుగంచిప్రోలు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు కనకదుర్గ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### కోటి లింగాల రేవు ప్రాంతంలో

# అనధికార డంపింగ్

**అక్రమ ఇసుక నిలవాలని నివారించేందుకు దాడులు కొనసాగిస్తాం**

**: రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 08 సూర్య న్యూస్:** కోటి లింగాల రేవు ప్రాంతంలో అనధికార డంప్ ను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్ ,ఏడీ మైన్స్ మరియు త్రి టౌన్ సీఐ లు టౌన్ వారు సాధారణ తనిఖీల్లో సుమారు మధ్యాహ్నం 2.30 గంటలకు కోటిలింగాల పేట సాండ్ పాయింట్ దగ్గరలో ఎటువంటి అనుమతులు లేని సుమారు రెండు లారీల ఇసుకను మరియు జెసిబి లను గుర్తుంచడం జరిగింది. ఈ క్రమంలో సదరు ఇసుక ను సీజ్ చేయవలసినదిగా రెవిన్యూ అధికారులను ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. సదరు వాహనాలను సీజ్ చెయ్యాడం తో పాటు, కేసు నమోదు చేయవలసిందిగా త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి సూచనలు జారీ చేసినట్లు ఆర్డీవో తెలిపారు. ఇసుక అక్రమ నిలవ ఉంచిన ప్రాంత స్థల యజమానులకు కూడా నోటీసులు జారీ చెయ్యడం జరుగుతుందని ఆర్డీవో కృష్ణ నాయక్ పేర్కొన్నారు. ఈ సమయంలో జిల్లా మైన్స్ అధికారి డి ఫణి కుమార్ రెడ్డి, త్రి టౌన్ ఎస్ ఐ లు ఉన్నారు.



# మాదిగ ఉమేష్ పై పెట్టిన కౌంటర్ కేసును వెనక్కి తీసుకోవాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్**

**హాలహర్వి నవంబర్ 08 సూర్య న్యూస్:** మాదిగ ఉమేష్ పై పెట్టిన కౌంటర్ కేసును వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్,ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం హాలహర్వి మండలంలోని ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎల్లప్ప,ఎంఆర్పీఎస్ మండలం అధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో ర్యాలీ వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ జే ప్రకాష్ మాట్లాడుతూ హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన బోయ కులస్తులు మాదిగ ఉమేష్ దాడి చేయడంతో ప్రాణం పోయే పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి చీరలాగడాని పోయాడని కౌంటర్ కేసు ఎలా నమోదు చేస్తారని అన్నారు. కౌంటర్ కేసు వెనక్కి తీసుకుపోతే డీఎస్పీ కార్యాలయం ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీ వెళ్లి రీ సర్వేయర్ బ్రహ్మయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఆనంతరం మాదిగ ఉమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తి రామాంజనేయులు,సిఐటీయూ మండలం నాయకుడు కృష్ణ,బిఎస్ఎఫ్ పార్టీ రమలింగయ్య,హొళగుంద మండలం అధ్యక్షుడు పంచగుండాల వెంకటేష్ ,మోషే జై భీం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# చక్రద్వారబంధంలో జనవాణి వెల్లువెత్తిన ప్రజానీకం

**పలు సమస్యలను వినతుల రూపంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**







**తూర్పుగోదావరి/ రాజానగరం నవంబర్ 08 సూర్య న్యూస్:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి కార్యక్రమాన్ని రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాజానగరం మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను అత్యంత సావధానంగా సహనంతో విని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడారు. ముఖ్యంగా ఇల్లు, ఇళ్ల స్థలాలు,రేషన్కార్డులు, పెన్షన్లు, వీధి లైట్లు వంటి సమస్యలతో ప్రజలు వినతి పత్రాలు అందించారు. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కి అందించారు. ప్రతి సమస్యను ఎంతో శ్రద్ధతో పరిశీలించిన ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను అప్పటికప్పుడే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ "ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరిస్తున్న సమస్యలను సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ప్రజా దర్బార్ కు వచ్చే అర్జీలలో న్యాయబద్ధంగా ఉన్న ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ఈ జనవాణి కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు. రాజానగరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన కర్తవ్యం గా పేర్కొన్నారు. ఈ మహా యజ్ఞానికి అధికారులంతా సహకరించాలని ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రశాంతమైన అభివృద్ధి చెందిన నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

సూర్య

శనివారం 09 నవంబర్, 2024

### కృష్ణవేణి అనే మహిళను స్ఫూర్తిగా తీసుకొని ఇతరులకు

# ఉపాధి కల్పించే దిశగా ఎదగాలి

**స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తుల గురించి వ్యాపారులకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ నిర్వహించండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 08 సూర్య న్యూస్** స్వయం సహాయక సంఘం సభ్యురాలు కృష్ణవేణి అనే మహిళను స్ఫూర్తిగా తీసుకొని ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా స్వయం సహాయక





సంఘాల మహిళలు ఎదగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక టెలికాం నగర్ లో నివాసం ఉంటూ సొంతంగా వ్యాపారం నిర్వహిస్తున్న పొదుపు మహిళ కృష్ణవేణి వ్యాపారాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం సభ్యురాలు కృష్ణవేణి గత 24 సంవత్సరాల నుండి సొంతంగా వ్యాపారం నిర్వహించుకుంటూ 17 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి అవకాశం కల్పించిందన్నారు.. ఆ విధంగా ప్రతి ఒక స్వయం సహాయక సంఘం సభ్యురాలు ఎదగాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఇక్కడ తయారు చేసే డోర్, బాత్రూం మ్యాట్ లను కేవలం అడిగిన వారికి, తెలిసిన వారికి మాత్రమే హెూల్ సేల్ లో కాకుండా, నగరంలోని ఓల్డ్ బస్టాండ్ లో ఉన్నటువంటి రిటైల్ షాపులకు హెూల్ సేల్ గా అమ్మే విధంగా టై అప్ చేసుకోవాలని కలెక్టర్ కృష్ణవేణికి సూచించారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తుల గురించి లైసెన్స్ కలిగి ఉన్న వ్యాపారులకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ నిర్వహించాలని కలెక్టర్ డిఆర్డిఎ పిడి ని ఆదేశించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్డిఎ పిడి నాగ శివలీల తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయాల ద్వారా మెరుగైన

# సేవలు అందజేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబరు 08 సూర్య న్యూస్ :** సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సచివాలయ సిబ్బందిని





ఆదేశించారు. శుక్రవారం స్థానిక సి.క్యాంప్ లోని సచివాలయం 61, 62 లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా సచివాలయం లోని సిబ్బంది హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది కొంతమంది మాత్రమే ఉండడంతో ఎక్కడికి వెళ్లారని కలెక్టర్ ఆరా తీశారు. వీఆర్వో బదిలీపై వెళ్ళారని, శానిటేషన్ సెక్రటరీ సెలవు పై వెళ్లారని 62వ సచివాలయ సిబ్బంది బి ఎల్ ఓ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు.ఈ అంశంపై కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ తో మాట్లాడి ధ్రువీకరించుకున్నారు..రోజుకు ఎంత మంది వస్తున్నారు,ఏ విధమైన సర్వీసులు ఇస్తున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు గడువు లోపు సేవలను అందించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మెప్మా పిడి నాగ శివ లీల తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాల్లో

# ఇంటర్నల్ స్క్వాడ్ తనిఖీలు

**ఎరువులు విత్తనాలు పురుగుల మందులు సరసమైన ధరలకు ఇవ్వాలి**

**అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక**

**కొనుగోలు చేసిన రైతులకు తక్షణమే బిల్లు ఇవ్వాలి**

**వింజమూరు వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు ఎన్ రామిరెడ్డి**



**దత్తలూరు నవంబర్ 08 సూర్య న్యూస్** మండలంలోని ఎరువుల దుకాణం లో శుక్రవారం ఇంటర్నల్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇంటర్నల్ స్క్వాడ్ లో భాగంగా వింజమూరు వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు ఎన్ రామిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు.అదేవిధంగా ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు సరసమైన (నిర్ధారించిన) ధరలకు ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు చేసిన రైతులకు తక్షణమే బిల్లు ఇవ్వాలని తెలిపారు .ఎరువులు, పురుగుమందుల స్టాక్, రిజిస్టర్ మరియు ఇన్వాయిస్, బిల్ బుక్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక వ్యవసాయ అధికారి ఎన్ వెంకట సుబ్బారెడ్డి ఉన్నారు.

## శ్రీ వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు తరలిరండి

**హిందూపురం నవంబర్ 08 సూర్య న్యూస్** తొలితరం స్వాతంత్ర సమరయోధుడు,రేనాటి వీరుడు,వడ్డెర జాతి ముద్దుబిడ్డ శ్రీ వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు వడ్డెర ప్రజానీకమంతా కదిరికి వెల్లువలా తరలిరావాలని శ్రీ సత్యసాయి జిల్లా వడియరాజుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.వి.రమణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు.కదిరి పట్టణం బస్టాండ్ కూడలిలో అతి సుందరంగా నిర్మించిన శ్రీ వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ ఈనెల 10 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు కదిరి శాసనసభ్యులుకందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా జరుగుతుందని, ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని, కార్యక్రమం అనంతరం బాలికల జూనియర్ కళాశాలలో భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం ద్వారా సమైక్యతను చాటాలని,ఈ కార్యక్రమం కదిరి చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచే విధంగా ప్రతి ఒక్కరూ స్పందించి పత్రిక ప్రకటననే ఆహ్వానంగా భావించి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

### ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు...

# కృషి చేస్తాం : మంత్రి కందుల దుర్గేష్

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 08 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) సంయుక్త ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం - సదస్సు' శుక్రవారం తో ముగిసింది. సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కాప్స్ అధికారులు డాక్టర్ కర్రి రామారెడ్డి, సి.హెచ్.విజయానంద ఆదిత్య, కన్వీనర్లు ఆచార్య కె. శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి జ్యోతిప్రజ్వలన చేసి, నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ, టంగుటూరి ప్రకాశం పంతులు, కందుకూరి వీరేశలింగం వంటి మహనీయులు నడయాడిన రాజమహేంద్రవరంలో ఇటువంటి సదస్సు నిర్వహించడం సంస్కృతి వైభవాన్ని పెంచేందుకు నాంధీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోస్తా తీరం నాగరికతకు నెలవు అన్నారు. రాష్ట్రంలో ఎన్నో









కళారూపాలు ఉన్నాయని వాటిని సినిమా వైపు మాత్రమే కాకుండా స్వీయ అభిలాష తో స్వీకరించి ఆధరించాలన్నారు. తెలుగు వారికి మాత్రమే ఉన్న గొప్ప సాహిత్య రూపం పద్య నాటకం, పౌరాణిక నాటకాలు అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలో నిర్వహించిన నంది నాటకోత్సవాలలో పద్య నాటకాలకు ఎంతో ఆధరణ కనపడిందన్నారు. కేరళాను మించిన అందాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయన్నారు. తెలుగు భాషా చాలా ప్రాచీనమైన భాషా అని, దానికి లిఖిత పూర్వక ఆధారాలు భద్రపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి ప్రపంచ దేశాలకు తెలియ చెప్పాలన్నారు. సంస్కృతి వైభవం కోసం కృషి చేసే విధంగా మనమంతా ముందడుగు వేయాలని చెప్పారు. రాష్ట్రం నలుమూలల ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి సంస్కృతి అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేసారు. చరిత్రను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ ను నిర్మించుకోగలమని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో బలంగా నిలబడటానికి నేడు ఉన్న మంచి టీమ్ కృషి చేస్తుందని, వారికి సహకారాన్ని అందిస్తామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు పాటుపడతామని చెప్పారు. కోటిలింగాల కొట్టుకొని పోకపోతే రాజమహేంద్రవరం మరో కాశీ అయ్యేదని, కానీ వీరేశలింగం వంటి సంఘ సంస్కర్త దేశాన్ని చైతన్య పరిచారని ఆరుద్ర వ్రాసిన వేదంలా ఘోషించే గోదావరి పాటలో విషయాలను తెలియజేస్తూ నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీ కూచిపూడి డిప్లమా విద్యార్థులు ప్రదర్శించిన వేదంలా ఘోషించే గోదావరి నృత్య ప్రదర్శన మన సంస్కృతికి నిదర్శనం అని ప్రశంసించారు. మంత్రులు కందుల దుర్గేష్, నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం: వైద్యశిబిరాలు ప్రిన్సిపాల్ నాగరాణి**

**చిన్నగొట్టిగల్లు నవంబర్0 8 సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కలిగి ఉండడం మహా భాగ్యముతో సమానమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాణి




అన్నారు. శుక్రవారం ప్రిన్సిపాల్ నాగరాణి ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాట్లు చేసి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాణి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం లోపం వల్ల ఎంతోమంది రక్తహీనత బారిన పడి వ్యాధిగ్రస్తులుగా మారుతున్నారని అన్నారు.రక్తహీనత వల్ల ఎంతోమంది గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో తన ప్రాణాలను అర్థాంతరంగా పోగొట్టుకుంటున్నారని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. అనిమీయా( రక్తహీనత ) బారిన పడకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకుని హిమోగ్లోబిన్ శాతం ఎంత ఉన్నదో తెలుసుకోవాలన్నారు. అలాగే తన రక్తము ఏ వర్గానికి చెందినదో కూడా తెలుసుకోవాలన్నారు. రక్త పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్య స్థితిస్థాపకతలు ఎలా ఉన్నాయో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తున పడిన ఎవరికైనా రక్తం ఇవ్వాలనుకుంటే ,తమ రక్తము ఏ వర్గానికి చెందినదై ఉండాలో తెలుసుకోవాలన్నారు. ఎవరైనా వ్యాధుల బారిన పడితే, అలాంటి వారు వ్యాధి నిర్ధారణ కోసం రక్త పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహా మేరకు వైద్యం చేయించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుల్లో ఉన్నత శిఖరాగ్రాన్ని చేరుకోవాలంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ రవీంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలు తెరవ పడను

**పోస్టల్ సూపర్ డెంట్**

**హిందూపురం నవంబర్ 08 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నూతనంగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్( ఐ పి పి బి) ఖాతాలు తెరవడానికి ఆకాశముందని



హిందూపురండివిజన్ పోస్టల్ సూపర్ డెంట్ విజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా హిందూపూర్ లోశుక్రవారం పోస్టల్ సూపర్డెంట్ విజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవ లుగూర్చి వివరించారు, సాధారణంగాజాతీయ, ప్రాంతీయ బ్యాంకులతో సమానంగా ఇండియా పోస్టల్ పేమెంట్స్ బ్యాంకు ద్వారా అర్హులైనటువంటి వారికి ఆర్థిక సాధికారత ప్రభుత్వ సదుపాయాల్లో లబ్ధి పొందడానికి అవకాశంఉందన్నారు.శ్రీసత్యసాయిజిల్లాలో472 పోస్ట్ ఆఫీస్ లద్వారాతమ బ్యాంక్ సేవలుఉపయోగించుకోవడానికి అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న 2లక్షల 4 వేల ఖాతాలను తిరిగిపు నరుద్దించడం జరుగుతుందన్నారు.ఇదేవిధంగా ఆధార్ లింకేజ్ సులభతరం చేయడానికి ఈనెల 15 నుండి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయ పరిధిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.లబ్ధి దారులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సూపర్డెంట్ విజయ్ కుమార్ కోరారు.

## గుంతకల్ రెవెన్యూ అసోసియేషన్ కి ప్రెసిడెంట్ గ ఎం.రాజ్ కుమార్ ఏకగ్రీవం

**యాడికి నవంబర్ 08 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ లో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎం.రాజ్ కుమార్ గుంతకల్ డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ కి ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం తహసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు మరియు విఆర్ఏలు పూలమాలలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం రాజ్ కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటానని అంకిత భావంతో పనిచేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.






### జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు

# పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి

**డ్వాక్రా బజార్ లో అన్ని ఉత్పత్తులు లభించే విధంగా మరింత అభివృద్ధి చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







**కర్నూలు నవంబరు 08సూర్య న్యూస్ :** జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక సి.క్యాంప్ లో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా మార్ట్ లో చేస్తున్న విక్రయాలు చేస్తున్న వస్తువులను పరిశీలించారు..ఎంత మేరకు విక్రయాలు జరుగుతున్నాయి అని మహిళలను అడిగి తెలుసుకున్నారు.మార్ట్ ను మరింత అభివృద్ధి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం డ్వాక్రా బజార్ లో విక్రయిస్తున్న డోర్ మాట్స్,జీన్స్ ప్యాంట్స్, స్వయం సహాయ సంఘాల మహిళలు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అక్కడే విక్రయిస్తున్న జీన్స్ ప్యాంట్స్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. జీన్స్ ప్యాంట్లు విక్రయిస్తున్నట్టు వినియోగదారులకు తెలిసేలా ఆకర్షణీయంగా డిస్ప్లేచేయాలని సూచించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలు తయారుచేసే అన్ని ఉత్పత్తుల తో డ్వాక్రా బజార్ ను మరింత అభివృద్ధి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు పెద్ద ఎత్తున మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడిని ఆదేశించారు.. పెద్ద పెద్ద మార్టులు, షాపులతో టై అప్ చేసి మార్కెటింగ్ లింకేజి డెవలప్ చేయాలని సూచించారు. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులతో ఒక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్డిఏ పిడి నాగశివ లీల తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సుఖవ్యాధులు నరకానికి నకళ్ళలు వంటివి

### వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ అవగాహన

### కోర్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 08 సూర్య న్యూస్:** సుఖ వ్యాధులు నరకానికి నకళ్ళు వంటివని వెలుగు సిసి చంద్రకళ అన్నారు. శుక్రవారం ఎర్ర వారి పాలెం మండలం, ఉదయ మాణిక్యం పంచాయతీ రెడ్డివారి పల్లెలో కోర్ సంస్థ ప్రతినిధులు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలుగు సిసి చంద్రకళ మాట్లాడుతూ విచ్చలవిడి శృంగారాల వల్ల వచ్చే సుఖ వ్యాధులు ప్రాణాం తకమైనవని అన్నారు. క్షణకాల ఆవేశానికి గురైన ఎంతోమంది యువత ఎయిడ్స్ వంటి వ్యాదులు బారిన పడి తమ ప్రాణాలను అర్ధాంతరంగా పోగొట్టుకుంటున్నారని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాలను ప్రతి ఒక్కరూ విడనాడాలని అన్నారు. ఎయిడ్స్,గనేరియా,సిఫిలిస్, హెచ్బిఎస్ ఎజి వంటి సుఖ వ్యాధులు సమాజంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్నాయని అన్నారు. ఆరోగ్య స్థితి స్థాపన కోసం ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వ్యాధిగ్రస్తులకు వాడిన సిరంజ్ లను, వారి నుంచి రక్త మార్పిడిని పూర్తిగా నిషేధించాలని కోరారు.ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఏ ఆర్ టి ద్వారా మెరుగైన మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లైంగిక సంబంధాలు కలిగిన ప్రతి ఒక్కరూ కండోమ్ లను తప్పనిసరిగా వాడాలని సూచించి కండోమ్ ల ప్రాముఖ్యతను వివరించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని ఆమె పలువురికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి, మహిళా సంఘాల సంఘమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరా కు అంతరాయం

**మహానంది నవంబర్ 08సూర్య న్యూస్** మండలంలోని వివిధ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా కు శనివారం అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తిమ్మాపురం, బుక్కాపురం, గాజులపల్లె సబ్ స్టేషన్ పరిధిలో 33 కెవి మెయింటినెన్స్ కారణంగా విద్యుత్తును శనివారం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు అందించే త్రీ ఫేస్ విద్యుత్తును శుక్రవారం 12 గంటల నుండి శనివారం ఉదయం 9 గంటల వరకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. మహానంది క్షేత్రానికి మాత్రం కార్తీక మాసం సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి మార్పులు ఉండవన్నారు. బొల్లవరం సీతారామపురం ,మసీదుపురం గ్రామాలకు సంబంధించి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా యధావిధిగా కొనసాగుతుందన్నారు. దీనికి కారణం నంద్యాల విద్యుత్ సబ్స్టేషన్ ల పరిధిలో ఉండటంవల్ల ఆ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండదన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్రాండ్ రౌండ్స్

**కర్నూలు నవంబర్ 08సూర్య న్యూస్** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గ్రాండ్ రౌండ్స్ లో భాగంగా పలు విభాగాలైన ఎం సి హెచ్, గైనిక్, మహిళా ప్రాంగణం, సుశ్రుత భవన్ , ఆర్తో మరియు ఈఎన్ టి, తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో వాటర్ లీకేజ్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని హెల్త్ ఇన్స్పెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని గైనిక్ విభాగాన్ని రౌండ్స్ నిర్వహించి అక్కడున్న పేషంట్లతో మాట్లాడి డెలివరీ కొచ్చే పేషెంట్లకు త్వరగా అడ్మిషన్లు చేసేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్వోడికి ఆదేశించారు. ఆసుపత్రిలో హౌస్ సర్జన్ క్వార్టర్స్ దగ్గర ఉన్న వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, న్యూ డయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్, డా.సునీల్ ప్రశాంత్, ఆసుపత్రి ఏడి, రమేష్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ G2 .విమలమ్మ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు తదితరులు తెలిపారు.



### ప్రభుత్వ సర్వజన వైద్యశాల...

## అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవ కార్యక్రమం

**కర్నూలు నవంబర్ 08 సూర్య న్యూస్** : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వైద్యులు మరియు వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజే శారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఒకప్పుడు ఎక్సరే మరియు స్కానింగ్ కోసం మరుసటి రోజు రిపోర్టులు వచ్చేటివి అలాంటి పరిస్థితికి ఇప్పుడు స్వస్తి పలికారు అంతరం పేషంట్లకు ఇబ్బంది కలగకుండా ఎక్సరే మరియు స్కానింగ్ తీసిన ఒక వన్ అవర్ వ్యవధిలోనే ఫిలిమ్స్ మరియు రిపోర్ట్స్ అందజేస్తున్నాము దీని ద్వారా పేషెంట్లకు తత్వరా ట్రీట్మెంట్ అందనున్నట్లు తెలిపారు. రేడియాలజీ విభాగానికి అత్యాధునిక టెక్నాలజీ కల యంత్రాలు అందుబాటులో ఉన్నాయి రేడియాలజీ విభాగానికి ఎలాంటి సాయ సహకారాలు కావాలన్న వారికి చేయడానికి సిద్ధమేని తెలిపారు అనంతరం ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి మరింతగా కృషి చేయనున్నట్లు తెలిపారు.రేడియాలజీ సిబ్బంది మరింత బాగా కష్టపడి ఆసుపత్రికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, రేడియాలజీ హెచ్ ఓ డి, డా.రాధా రాణి, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, రేడియాలజీ విభాగపు వైద్యులు, డా.హరినాథ్, మరియు టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు తెలిపారు.




### సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే స్వయం సహాయక సంఘాల

# గ్రూపు సభ్యుల డేటాను క్రమబద్ధీకరించాలి

**హిందూపురం నవంబర్ 08 సూర్య న్యూస్** స్థానిక పురపాలక సంఘం పరిధిలో మిషన్ డైరెక్టర్ మెప్మా గుంటూరు ,ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా అనంతపురము ఆదేశానుసారం పురం పురపాలక సంఘం పరిధిలో ఉన్న సంఘాల , సభ్యురాళ్ళ వివరాలు డేటా వెరిఫికేషన్ కార్యక్రమములో భాగంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సంబంధించి మొబైల్ యాప్ ద్వారా యస్.ఎల్.ఎఫ్. అర్.పి.కి లాగిన్ ఇచ్చి తన పరిధిలో ఉన్న సంఘాల, సభ్యుల డేటాను మెప్మా వెబ్సైటు నందు సరియైన సమాచారంతో పొందుపరిచిన సంఘాల సభ్యురాలు, సమాఖ్యల వివరాలను పరిశీలించి సమగ్ర డేటాను సరి చేసిన యెడల తద్వారా ప్రభుత్వం అందించే పథకాలు సక్రమముగా అమలు కావాలంటే ప్రొఫైలింగ్ ఎంతో అవసరమనీ శుక్రవారం కమిషనర్ సంగం శ్రీనివాసులు తెలిపారు.సభ్యుల డేటా ఆధారంగా ఎవరెవరికి ఎలాంటి పతకాలు చేయూత అందించాలన్న దానిపై స్పష్టత వస్తుంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల యాప్ ద్వారా స్వయం సహాయక సభ్యుల డేటా పురిఫికేషన్ జరుగుతుందిన్నారు. ఈ ప్రక్రియ డిసెంబర్ నెలాఖరు నాటికి డేటా బేస్ మొత్తం సిద్ధం చేయాలి, జనవరి నుంచి సభ్యుల డేటా ప్రకారం ప్రభుత్వం ముందుకెళ్తోంది.మెప్మా సిబ్బంది సి.ఓ.లు సి.యం.య./టి.యం.సి.లు, డి.యం.సి.లు ప్రతి రోజు తమకు కేటాయించిన వార్డులలో, పట్టణాలలో, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలను పరిశీలించి సదరు డేటాను ఎప్పటికప్పుడు మొబైల్ యాప్ లో అప్డేట్ చేయవలసినదిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, సి.ఓ.లు, పరంజ్యోతి, నాగేశ్వరి, తౌసిప్ అలీ ఖాన్, డి.ఈ.ఓ. ఇబ్రహీం ఖాన్ ,ఆర్.పి.లు తదితరులు హాజరయ్యారు.



### ఈ నెల 14న అయ్యప్ప స్వామి మూల విరాట్

## పంచలోహ విగ్రహ ప్రతిష్టాపన

**హిందూపురం నవంబర్ 08 సూర్య న్యూస్ :** పట్టణంలో ముదిరెడ్డిపల్లి లో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం పునర్నిర్మాణం జరిగిన క్రమంలో ఈనెల 14న శ్రీ అయ్యప్ప మూల విరాట్ నూతన పంచలోహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ముదిరెడ్డిపల్లి లో మూలవిరాట్, స్వామి వారి పంచలోహ విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న గురుస్వాములు హాజరైన ప్రముఖ వ్యాపారి డిసి ఆంజనేయులు, పల్లా లక్ష్మి కుమార్, పివి మంజునాథ్, చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవతామూర్తి విగ్రహ ప్రతిష్టాపన





**హొళగుంద నవంబర్ 08 సూర్య న్యూస్:** హొళగుంద మండలం సమ్మతగేరి గ్రామంలో దేవతామూర్తి కొరువంజమ్మ అవ్వ నూతన ఆలయ ప్రారంభోత్సవం, నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. జలాభిషేకం, ధాన్యాభిషేకం, హోమాలు, యజ్ఞాలు, వాస్తు పూజలు,ఇతర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించి జె వసల్లి మఠం పీఠాధిపతులు శంభులింగ స్వామి చేతుల మీదుగా విగ్రహానికి ప్రాణం అనే శక్తిని ప్రత్యేక పూజల ద్వారా ఆవాహన చేశారు. అనంతరం గ్రామస్తులంత ధూపదీపాధి,నైవేద్యాలు సమర్పించుకుని ఆడపడుచులకు ఉడిబియ్యం పోశారు.ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

### మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# అంతిక్రియలు

**ప్రొద్దుటూరు నవంబర్ 08 సూర్య న్యూస్** గవర్నమెంట్ హాస్పిటల్ లో జ్యోతి (50) అనే మ వెహిళ అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు బంధువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసడెంట్ మునీంద్రా, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వె,సుమన్ బాబు,సురేష్,శ్రీరామ్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు..మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 82972 53484, 9182244150 సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.



# చంద్రబాబును కలిసిన కొవ్వూరు ఎమ్మెల్యే

**కొవ్వూరు నవంబర్ 08 సూర్య న్యూస్ :** అమరావతి సచివాలయంలోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో సీఎం చంద్రబాబు నాయుడుని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి సహకారంతో విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయా నిధికి రూ. 90, 54, 999 అందజేశారు.ఈ కార్యక్రమంలోద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమని రామకృష్ణ , జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ,మద్దిపట్ల శివరామకృష్ణ , దాయన రామకృష్ణ ,సూరపనేని చిన్ని , వట్టికూటి వెంకటేశ్వరరావు ,రంజిత్ , ఆళ్ల హరిబాబు , నాదెళ్ల శ్రీరామ్ , మద్దిపట్ల సురేష్ , కాకర్ల సత్యేంద్ర కుమార్ ,మరియు జనసేన,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



### పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన ప్రత్తిపాటి, లావు, ఐఏఎస్ కృష్ణ తేజ

**చిలకలూరిపేట నవంబర్ 08సూర్య న్యూస్ :** మండలం పరిధిలోని బొప్పూడి, మద్దిరాల, లింగంగుంట్ల గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీ షనర్ మైలవరపు కృష్ణ తేజ , పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఆకస్మిక తనిఖీ చేశారు. బొప్పూడి గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్లను పరిశీలించా రు. అనంతరం గ్రామా సచివాల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది విధులు,వారి పై పూర్తి స్థాయి అజమాయిషీ స్థానిక అధికారులకు లేకపోవడం వల్ల సదరు వ్యవస్థలో జరుగుతున్న లోటుపాట్లను కమీషనర్ కృష్ణ తేజ దృష్టికి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తీసుకురావడం జరిగింది.మద్ధిరాల గ్రామంలో వున్న జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో మొక్కలు నాటడం జరిగింది.అనంతరం గ్రామంలో హార్టికల్చర్ అధికారులతో మాట్లాడుతూ,గ్రామాలలో తోటల పెంపకానికి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలను రైతులకు వివరించి,వారిని ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.లింగంగుంట్ల గ్రామంలో మంచి నీటి చెరువును పరిశీలించి,గ్రామంలో ప్రజలసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగా అనేక సదుపాయాలను రైతులకు కల్పిస్తుంది అని తెలిపారు.రైతులు హార్టికల్చర్ సాగు ద్వారా వచ్చే సబ్సిడీని ఉపయోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని తెలిపారు. కమీషనర్ కృష్ణ తేజ మాట్లాడుతూ,శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట అభివృద్ధి వేగంగా అడుగులు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిలకలూరిపేట ఆణిముత్యం మైలవరపు కృష్ణతేజ అని కేంద్ర, రాష్ట్ర విభాగాలలో ఏ పదవిలో ఉన్నప్పటికీ ఆ పదవికి వన్నతెచ్చేలా వారు పని చేస్తారని తెలిపారు.రాష్ట్ర పంచాయితీ రాజ్ %డ% గ్రామీణాభివృద్ధి కమిషనర్ గా వారు ఈ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.చిలకలూరిపేట అభివృద్ధి లో కృష్ణతేజ అవసరం చాలా ఉన్నదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంఎల్ఏ చదలవాడ అరవింద బాబు, జనసేనా కన్వీనర్ తోట రాజా రమేష్, డ్వామా పీడీ, ఎంపీడీవో లు, టీడీపీ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 08 సూర్య న్యూస్** : ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో చందర్లపాడు బస్టాండ్ వద్ద నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను గత ప్రభుత్వం మెమో నెంబర్ 12 14 ఇచ్చి ఆపివేసింది. పథకాలు అమలు కోసం గత ఐదు సంవత్సరాలుగా అనేక ఆందోళన చేసినప్పటికీ పట్టించుకోలేదు. నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బోర్డుని పనిచేయించి పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో కూడా ప్రకటించింది. అధికారంలోకి వచ్చే ఐదు నెలలు కావస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మన జిల్లాలో నిర్మాణ రంగంలో 36 రకాల వృత్తుల లో సుమారు 1,50,000 మంది కార్మికులు పనిచేసే జీవనం సాగిస్తున్నారు. అనేక దశాబ్దాలుగా పోరాడి 2009లో సంక్షేమ బోర్డును సాధించుకున్నాం. 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం బోర్డు ద్వారా వచ్చే పథకాలన్నీ ఆపివేసింది. దీనికంటే ముందు సంక్షేమ బోర్డు స్క్రూటినీలో వేలాదిమంది కార్మికులు మంజూరైన పథకాలు పరిహారాలు కూడా అందక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఏలాది మంది వలస కార్మికులు వచ్చి పనిచేస్తున్నారు. వారికి ఆధార్ కార్డు ఇక్కడ లేదని పేరుతో సంక్షేమ బోర్డులో చేర్చుకోవడం లేదు దీనివలన వారికి ఎలాంటి పథకాలు అందటంలా. గతంలో ప్రతిపక్షంలో ఉండగా కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేస్తున్న సందర్భంగా కార్మికులకు మద్దతు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలు పట్టించుకోవటం లేదు తక్షణమే భవన నిర్మాణ కార్మికుల పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ భవన నిర్మాణ కార్మికుల కార్డులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు తోట రామారావు, శివారెడ్డి నందు శీను ఎస్.కె అబ్దుల్ ఎస్.కె రంజాన్, ఎస్ కే పందు షేక్ మస్తాన్, షేక్ లాల్ రంగశెట్టి, ఏడుకొండలు గంగరబోయిన వెంకట, సామయ్య, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## రెవెన్యూ సదస్సులో
# సాగుదారులు నిరసన

**సాగు దారులకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**రొద్దం నవంబర్ 08సూర్య న్యూస్** కోగిర గ్రామస్తులు కోగిర రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 669 లో గల ప్రభుత్వ భూమిలో గత 15 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిలేని పేదలు కోకిల గ్రామంలోని బస్టాండ్ సర్కిల్ నుండి ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ గ్రామ సచివాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో జరిగిన రెవెన్యూ సదస్సులతోపాటు ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో కూడా సాగుదారులకు అసైన్డ్ పట్టాలు ఇవ్వాలని అర్జీలు ఇవ్వడం అధికారులు తీసుకోవడం తప్ప జవాబుదారితనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుదారులు ఉలవలు, కందులు , రాగులు , జొన్నలు సాగు చేస్తూ కుటుంబాల మొత్తం దీని మీద ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. అనావృష్టి , అతివృష్టి వల్ల ప్రతి సంవత్సరం పెట్టుబడి కూడా లేకుండా నష్ట పోతున్న అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడంతో ప్రభుత్వ వ్యవసాయ సబ్సిడీ రుణాలు పొంద లేక పోతున్నారు. భూమిలేని వ్యవసాయ దళిత గిరిజన బలహీన వర్గాల కూలీలు. పంట నమోదుకు విజ్ఞప్తులు చేసిన వ్యవసాయ అధికారులు నిమ్మక్క నేరత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సాగుదారులకు హద్దులు ఏర్పాటుకు సర్వేకు అనుమతించి హక్కుల కల్పించాలని డిమాండ్ చేశారు. కష్టజీవులకు ఎకరం భూమి ఇవ్వలేని అధికారులు వందల ఎకరాల స్వచ్ఛంద సంస్థల పేరుతో కబ్జా అవుతున్న ఏమీ తెలియని అమాయకుల్లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎంతసేపటికి తాసిల్దార్ బయటికి రాకపోవడంతో సాగుదారులు వ్యక్తిగత అర్జీలతో సచివాలయం లోపలికి ప్రవేశించడానికి ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న ఎస్సై గారు వారి సిబ్బంది జోక్యం చేసుకొని సాగుదారులతో మాట్లాడి ఎమ్మార్వో గారిని బయటకి పిలిపించారు. అనంతరం సాగుదారులు వ్యక్తిగత అర్జీలను తాసిల్దార్ కి ఇవ్వడం జరిగింది. రెవెన్యూ రికార్డులను పరిశీలించి తప్పకుండా సాగుదారులకు అసైన్మెంట్ ప్రతిపాదనలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని సర్వే మరియు పంట నమోదు సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు ,సాగుదారులు రామాంజనమ్మ , భాగ్యమ్మ , నిర్మల ,నరసింహమూర్తి , అంజనప్ప,నాగార్జున మరియు తదితరులు పాల్గొన్నారు.



## సమయానికి ప్రాధాన్యత ఇస్తే ఉన్నత శిఖరాలు
# అధిరోహించవచ్చు

**సుజాతనగర్ నవంబర్ 08 సూర్య న్యూస్ :** విద్యార్థులు సమయానికి ప్రాధాన్యతను ఇస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని ప్రాజెక్ట్ ఆఫీసర్ భద్రాచలం బి. రాహుల్ అన్నారు. మండలంలోని వేపల గడ్డనందుగల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం నాడు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ ప్రొఫెసర్ ఎన్వి రమణ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ లతో కలిసి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంజాయ్మెంట్ తో పాటుగా చదువుకు సైతం సమయాన్ని కేటాయిస్తే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం నందు విద్యను అభ్యసించానని,ఇంటర్మీడియట్ లో కష్టపడి చదవడం ద్వారా ఎన్ఐటి వరంగల్ నందు ఈఈఈ బ్రాంచ్ నందు సీట్ సాధించానని అనంతరం సివిల్స్ నందు మొదటి అటెంప్ట్ లోనే ఐఎఎస్ సాధించానని అన్నారు. ప్రతి ఒక్కరు మీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అది సాధించేందుకు కష్టపడాలని అన్నారు. మూడు నెలల్లో ఐటిడిఏ ద్వారా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని అది భద్రాచలం రామాలయంకు వచ్చే భక్తులతో పాటుగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్,అమరావతి ఎడ్యుకేషన్ టెక్నాలజీస్ డైరెక్టర్ రమేష్, హెచ్వోడి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు







## కంబదూరు పోలీసు స్టేషన్ ను
# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రికార్డుల నిర్వహణపై సమీక్ష... సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని సూచనలు**

**బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోండి**

**లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన తీసుకురండి**

**కంబదూరు నవంబర్ 08 సూర్య న్యూస్ :** కంబదూరు పోలీసు స్టేషన్ ను ఈరోజు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ. పి. ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్, పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించి పోలీసు స్టేషన్లకు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. కంబదూరు పోలీసులు ఇదివరకే సీజ్ చేసి స్టేషన్ ఆణలో ఉంచిన వాహనాలు ఏఏ నేరాలకు సంబంధించినవో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను సి.ఐ ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఇసుక... మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, నాటు సారా తయారీ %ౘ% అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. లోన్ యాప్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు.



## సాగునీటి కాలువలను బాగు చేయించి...
# పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తాం

**రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**నెల్లూరు నవంబర్0 8సూర్య న్యూస్** జిల్లాలో ఉన్న సాగునీటి కాలువలను బాగు చేయించి పూర్తిస్థాయిలో వినియోగం లోకి తీసుకువస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు .స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువలకు మరమ్మత్తులు , డిసిల్టేషన్ చేయించాలని సమావేశంలో పలువురు రైతు నాయకులు కోరారని అన్నారు. రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని కాలువలు అన్ని బాగు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఒక్క కాలువలో కూడా పూడిక తీయలేదని, బిల్లులు మాత్రం చేసుకున్నారని మంత్రి అన్నారు. కాలువలు బాగుచేత పనులకు మరమ్మత్తుల కోసం టెండర్లు ఈనెల 18 కి పూర్తవుతాయని తరువాత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు .రైతు సంఘాల నాయకులు, అధికారులు కాలువల పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఖజానా పరిస్థితి ఇప్పుడిప్పుడే మెరుగుపడుతుందని, ముఖ్యమంత్రి గారితో చర్చించి నిధులు తీసుకొస్తామన్నారు. ఆక్రమణకు గురైన కాలువలను ఆక్రమణ తొలగించి వెడల్పు చేస్తామన్నారు. ఆపరేషన్ బుడమేరు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఇరిగేషన్ మున్సిపల్ రెవిన్యూ అధికారులతో ఈ ఆపరేషన్ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆక్రమణ తొలగింపు పై స్పెషల్ డ్రైవ్ కూడా చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన సమీక్షలో కాలువల పనులు చేపట్టిన తరువాత డ్రోన్స్ ద్వారా వీడియో తీయించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆ మేరకు జిల్లాలో చేపట్టిన కాలువలు బాగుచేత పనులను వీడియో తీయించాలని కలెక్టర్కు మంత్రి సూచించారు .జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ప్రతి ఎకరాకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పై దృష్టి పెడతామన్నారు. కావలి, ఉదయగిరి కాలువలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతాంగానికి నీరు అందే విధంగా చూస్తామన్నారు. ఒక్క చుక్క సాగునీరు వృధా కాకుండా రైతులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తో నీటిని వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం సోమశిల లో 69 టీఎంసీలు, కండలేరులో 50 టీఎంసీలు నీరు అందుబాటులో ఉందని, సోమశిల ద్వారా 5 లక్షల 51 వేల ఎకరాలు, కండలేరు ద్వారా 2.26 లక్షల ఎకరాలు మొత్తం 7.77 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ మాట్లాడుతూ సోమశిల, కండలేరు జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉందని, రైతు నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరిన ప్రకారం పంట కాలువల్లో పూడిక తీయించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే నారు మల్లకు నీటినీ కాలువలకు విడుదల చేశామన్నారు. త్వరలో జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికలు పటిష్ఠంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసు కుంటున్నామన్నారు .నీటి పంపిణీ ,వినియోగానికి, రైతు సంఘాలతో చర్చించడానికి %ఙాదీ% సమావేశం నిర్వహించామన్నారు.



**నీటి నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తే ఒక టీఎంసీ నీటితో 16 వేల ఎకరాలు పండించవచ్చు:- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. గతంలో సాగునీటి నిర్వహణలో జాగ్రత్తలు పాటించి ఒక టీఎంసీ నీటితో 16 వేల ఎకరాల్లో పంట పండించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇరిగేషన్ శాఖలోని లస్కర్లకు పెండింగ్ లో ఉన్న జీతభత్యాలు చెల్లించాలన్నారు. పంట కాలువలు రైతన్నల ఆస్తి అని, వాటిని అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులే కాకుండా రెవిన్యూ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు కూడా కాలువల బాధ్యతలు నిర్వహించే విధంగా చూడాలన్నారు.

**పంట కాలువల ద్వారా నీటిని పరుగెత్తించాలి:- కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం నాన్ డెల్టా ప్రాంతమని, పూర్తిగా సోమశిల జలాల మీద ఆధారపడిన ప్రాంతమన్నారు. ప్రాజెక్టుల ద్వారా సాగునీరు విడుదల చేసినప్పటికీ, పూడిక తీసిన పంట కాలువల ద్వారా సక్రమంగా నీరు పారి, చివరి ఆయకట్టు పొలాలు నీటితో తడిసినప్పుడే సార్థకత చేకూరుతుందన్నారు.

**పెన్నా నది పొర్లు కట్టలు పటిష్టం చేయాలి:- కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలన్నారు. కనిగిరి రిజర్వాయర్ కట్టలు బలహీనంగా ఉన్నాయని, రిజర్వాయర్ గేట్లు కూడా మరమ్మతులు చేయవలసిన అవసరం ఉందన్నారు. పంట కాలువల్లో తక్షణమే పూడిక తీయించి రైతు సోదరులను ఆదుకోవాలన్నారు. కాంట్రాక్టర్ల పనితీరుపై నిరంతర పరిశీలన ఉంచాలన్నారు.

**సాగునీటి చెరువులను ఆధునికరించాలి:- సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ మాట్లాడుతూ బి పి ఎస్ సప్లై ఛానల్ ద్వారా 15 చెరువులను నీటితో నింపాలన్నారు. సాగునీటి చెరువులను ఆధునీకరణ చేయాలని కోరారు.

**ఆయకట్టు చివరి రైతుకు నీరు చేరాలి:- వెంకటగిరి శాసనసభ్యులు కె. రామకృష్ణ**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న వెంకటగిరి శాసనసభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ ఆయకట్టు చివరి రైతుకు మీరు చేరాలంటే ఖచ్చితంగా పంట కాలువల్లో తీయాలన్నారు.

**స్వర్ణముఖికి 3 టీఎంసీల నీరు వదలాలి:- శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి**

జిల్లా నీటి సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ గతంలో కొందరి నిర్లక్ష్యం వల్ల నీరు వృధా అయిందన్నారు. సాగు, త్రాగునీటి అవసరాలు తీరేందుకు నీటి పొదుపు ముఖ్యమన్నారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలకు స్వర్ణముఖికి 3 టీఎంసీల నీరు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇరిగేషన్ ఎస్ ఈ లు దేశ నాయక్ , వెంకట రమణారెడ్డి, ఇతర అధికారులు, పలువురు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**13 మంది అరెస్ట్**

**రాయదుర్గం నవంబర్ 08 సూర్య న్యూస్** ఆంధ్ర-కర్ణాటక సరి హద్దులోని శుక్రవారం బొమ్మనహాల్ మండలం హెచ్ ఎల్ సి కాలువ వద్ద పొలాలలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై బొమ్మనహాల్ పోలీసులు దాడి చేశారు. 13 మందిని అరెస్టు చేసి రూ. 87040/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆర్గనైజర్ రవి, బొమ్మనహల్కు చెందిన పేకాట రాయళ్ళులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నబి రసూల్ వెల్లడించారు. బొమ్మనహాళ్ మండలంలో ఎవరైనా పేకాట ఆడే వారి గురించి సమాచారం పోలీసులకు ఇవ్వాలని ఎస్సై తెలిపారు.



# వాలంటీ టీచర్లకు అవగాహన కార్యక్రమం

**దేవనకొండ నవంబర్ 08 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ని మహిళా సమాఖ్య ఆఫీస్ శ్రీ శక్తి భవన్ లో ఉల్లాస్ అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ అనగా సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యసనము, అనే కార్యక్రమం గ్రామంలో చదువురాని మహిళలకు చదవడం, రాయడం,లెక్కలు వేయడం నేర్పించే అంశాలు గురించి వాలంటీరీ టీచర్లకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఒక వాలంటరీ 10 మంది చదువురాని మహిళలకు చదవడం, రాయడం, చిన్న చిన్న లెక్కలు చేయడం స్వచ్ఛందంగా నేర్పించాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉంటుంది. ఈ కార్యక్రమం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఈ కార్యక్రమానికి వయోజన విద్యాశాఖ, మరియు వెలుగు డిపార్ట్మెంట్ SERP శాఖ తరపున ఈ కార్యక్రమంలో చేయాలని ప్రభుత్వ ఆదేశాల ఉన్నందున కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రయోజన విద్యాశాఖ సూపర్వైజర్ రమణయ్య, ఎంపీడీవో ఆఫీస్ తరుపున EORD సూర్యనారాయణ, మండల సమాఖ్య ఆఫీసులో HD CC నరసన్న, వెలుగు సిబ్బంది సీసీలు, వివో ఏలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాలంటరీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.






# కాలుష్య కోరల్లో హిర్దేహాల్, నేమకల్ గ్రామాలు

**రాయదుర్గం నవంబర్ 08 సూర్య న్యూస్** హిర్దేహాల్, నేమకల్ గ్రామాలు కాలుష్యం కోరల్లో చిక్కుకున్నాయి. స్పాంజ్ ఐరన్ కంపెనీ నుంచి కెమికల్ పొగ, వ్యర్థాలతో కూడిన గాలి రావడంతో స్థానికులు రోగాలబారిన పడుతున్నట్లు చుట్టుపక్కల గ్రామస్తులు శుక్రవారం విలేఖరులకు తెలిపారు. భూమి రూపం కోల్పోయి పంటలు నల్లగామారి దిగుబడి తగ్గిపోవడంతో నష్టపోతున్నామని రైతులు వాపోయారు. పొలాల్లో గడ్డి మేసిన పశుపక్ష్యాదులు మృత్యువాత చెందుతున్నయని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితుడికి అందించిన
# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**ఆళ్లగడ్డ/ రుద్రవరం నవంబర్ 08సూర్య న్యూస్** మండల పరిధిలో ని యరుగుడిదిన్నే గ్రామానికి చెందిన భాధితుడు కంచర్ల కృష్ణచైతన్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. శుక్రవారం శిరివెళ్ల మండలం గుంప్రమానుదిన్నే మజారా గ్రామం రాజానగరంలో ఉత్తర అమెరికా దేశం తెలుగు సంఘం ( తానా ) అధ్యక్షులు శృంగవరం నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ రుద్రవరం మండలం యరగుడిదిన్నే గ్రామానికి చెందిన కంచర్ల కృష్ణ చైతన్య అనారోగ్యంతో భాధపడుతూ తన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ను కోరగా ఎంపీ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు భాధితుడికి రూ. 2,28,700 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఈ రోజు భాదితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించామని, ఎంపీ గా తాను అడిగిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎంపీ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు శృంగవరం నిరంజన్, శిరివెళ్ల మాజీ ఎం పి పి శ్రీకాంత్ రెడ్డి, మాజీ వి ఆర్ ఓ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

